నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
శుక్రవారం ఆగస్టు 16, 2024 www.navatelangana.com

ఉత్తమ తహసీల్దారుగా కృష్ణ నాయక్



నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల తహసీల్దార్ కృష్ణ నాయక్‌కు విధినిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను గురువారం నల్లగొండ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సి.నారాయణ రెడ్డి , ఎస్పీ శరత్ చంద్ర పవర్, ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన్ను పలువురు అధికారులు ,రాజకీయనాయకులు, ప్రముఖులు అభినందించారు.



పరేడ్ గ్రౌండ్‌లో నృత్య ప్రదర్శన ఇచ్చిన విద్యార్థిని



పేదల పక్షపాతిని కోల్పోయిన మార్క్సిస్టు పార్టీ

- సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



నవతెలంగాణ-చిట్యాల

పేదల పక్షపాతి , నీతి నిజాయితీకి మారుపేరు రాచమల్ల రామచంద్రమని సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు అన్నారు. గురువారం మండలంలోని వట్టిమర్తి గ్రామంలో రాచమల్ల రామచంద్రం భౌతికకాయాన్ని సందర్శించి ఎర్రజెండా కప్పి ,పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీతారాములు మాట్లాడుతూ పేదల పక్షాన, వ్యవసాయ కూలీల పక్షాన పోరాడేది కమ్యూనిస్టులే అని అన్నారు. తను నమ్మిన సిద్ధాంతం కోసం కడవరకు ఎర్రజెండా మోసిన రామచంద్రం జీవితం నేటి ప్రజా ప్రతినిధులకు ఆదర్శప్రాయమన్నారు. అమరజీవి నర్రా రాఘవరెడ్డి శిష్యుడుగా వట్టిమర్తి గ్రామ సర్పంచిగా 27 ఏండ్లు ఏకగ్రీవంగా ప్రజలకు సేవలందించిన రామచంద్రం సేవలు మరువలేనివని కొనియాడారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నరసింహారెడ్డి జోహార్లు అర్పించిన అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షునిగా, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యునిగా అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారని తెలిపారు. తగిన చదువు లేకున్నా పేదల కష్టాలు తెలిసిన వారిని అన్నారు. ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి మాట్లాడుతూ కష్టజీవుల హక్కుల కోసం కడవరకు నిలిచిన రామచంద్రం మరణం పేద వర్గాలకు తీరని లోటు అన్నారు. నకిరేకల్ శాసన సభ్యులు వేముల వీరేశం, రామచంద్రం అంత్యక్రియలలో పాల్గొని నివాళులర్పించారు.నివాళులర్పించిన వారిలో నల్లగొండ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి ,యాదాద్రిభువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ , రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి, నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు బొంతల చంద్రారెడ్డి, యాదాద్రిభువనగిరి, నల్లగొండ జిల్లాల కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, లక్ష్మి నారాయణ, ఎండి.హాషం, జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్య, సలీం, పుచ్చకాయల నర్సిరెడ్డి, జిట్ట సరోజ, యస్ఆర్ వెంకటేశ్వర్లు, మల్లం మహేష్, సత్తయ్య, పెంజర్ల సైదులు, అరూరి శ్రీను, చింతపల్లి బయ్యన్న, శీలా రాజయ్య, పెంటయ్య, చంద్రమౌళి శ్యాం సుందర్, క్రిష్టయ్య తదితరులు ఉన్నారు.



స్వాతంత్ర్య దినోత్సవ ఫలాలు అందరికీ అందాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవ ఫలాలు అందరికీ అందాలని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రం గ్రంథాలయ ఇన్‌చార్జి పొట్టబత్తిని యాదగిరి అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎంవీఎన్ విజ్ఞాన కేంద్రంలో ఆయన జెండాను ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహనీయులు పోరాడి సాధించుకున్న స్వతంత్ర ఫలాలను దేశ ప్రజలందరికీ అందించడంలో నేటి పాలకులు విఫలమవుతున్నారన్నారు. కుల, మత, ప్రాంత ,లింగ వివక్ష లాంటి జాడ్యాలు నేటికీ దేశంలో ఉన్నాయన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా నేటి పాలకులపై ఒత్తిడి చేయాలని యువత, విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ కార్యనిర్వాహక కార్యదర్శి పి నర్సిరెడ్డి, సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి, పాలడుగు నాగార్జున, ప్రభావతి, తుమ్మల పద్మ మల్లం మహేష్, నలుపరాజు సైదులు, బొల్లు రవీంద్ర కుమార్, కంప్యూటర్ ఫ్యాకల్టీ పి శంకర్‌లి తదితరులు పాల్గొన్నారు.

పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవతెలంగాణ-నకిరేకల్



ఎందరో మహానుభావులు పోరాడి సాధించుకున్న స్వాతంత్ర్య ఫలాలను అందరికీ అందాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని కెఆర్‌ట్రస్ట్ భవనంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను అధ్యక్షులు బి.ప్రకాష్ రావు, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను ఏ. రామచంద్రయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు.స్వాతంత్ర్య ఉద్యమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందే విధంగా నేటి పాలకులపై ఒత్తిడి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఒంటెపాక వెంకటేశ్వర్లు, కేఆర్ కమిటీ సభ్యులు యానాల కృష్ణారెడ్డి, ఒంటెపాక కృష్ణ, గురుమూర్తి, ఆదిమల్ల శ్రీను, పట్టేటి కృష్ణయ్య, పెయింటింగ్ వర్కర్స్ నాయకులు ఏర్పుల నరేష్, జీ రమేష్ , నల్లగొండ రాజా, వెంకన్న, పాల్గొన్నారు.

ఉత్తమ అధికారిగా విజయ రెడ్డికి అవార్డు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో సినియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న గుడిపల్లి విజయ రెడ్డి గురువారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా నల్లగొండ పట్టణంలో పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఎస్పి చంద్ర పవర్, చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా అవార్డు పొందారు. రెవెన్యూ శాఖలో మెరుగైన సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును బహుకరించారు. విజయరెడ్డికి ఉత్తమ అధికారిగా అవార్డు రావడం పట్ల స్థానిక తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, నాయబ్ తాసిల్దార్ ఆజం ఖాన్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, ఏ ఆర్ ఐ భవాని రెవిన్యూ సిబ్బంది అభినందనలు తెలిపారు.



అందరి సహకారంతో.. జిల్లా సర్వతోముఖాభివృద్ధి

- ప్రజా సమస్యల పరిష్కారం కోసం 48 గంటల్లో ఆరు గ్యారంటీలు అమలు
- మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ 98.26 కోట్ల లబ్ది పొందింది
- స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ కలెక్టరేట్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్గొండ జిల్లా సర్వోత్తముఖాభివృద్ధికి అందరి సహకారం అవసరమని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో జాతీయ పతాకాన్ని ఎగురవేసి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం జిల్లా ప్రజలను ఉద్దేశించిమాటాకలడేతై ప్రభుత్వం ఏర్పాటైన 48 గంటలలోనే ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు. మహాలక్ష్మి పథకం కింద జిల్లాలో రెండు కోట్ల 27 లక్షల మంది మహిళలు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని వినియోగించుకున్నారని, ఇందుకు ఆర్టీసీ కి 98 కోట్ల 26 లక్షల రూపాయలు లబ్ది పొందిందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో 33 వేల 312 మంది చికిత్సలు చేయించుకొని లబ్దిపొందారన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా జిల్లాలో మొత్తం 21 వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించనున్నామని తెలిపారు. 500 రూపాయలకే ఎల్పీజీ సిలిండర్ పథకం కింద రెండు లక్షల 38వేల 251 మందికి నాలుగు లక్షల ఇరవై మూడు వేల 390 సిలిండర్ లను చేశామన్నారు. ఇందుకు 12 కోట్ల 41 లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇచ్చిందని చెప్పారు.గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు జిల్లాలో రెండు లక్షల 13390 జీరో బిల్లులు జారీ చేసినట్లు తెలిపారు. జిల్లాలో లక్ష 71 788 మంది రైతులకు 1421 కోట్ల 35 లక్షల రూపాయలు రుణమాఫీ అయ్యిందన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో 672 దరఖాస్తులకు గాను 595 పరిష్కారమయ్యాయని, జిల్లాలో 7814 దరఖాస్తులకు గాను, 5785, మండలాలలో 6549 దరఖాస్తులకు గాను, 5317 పరిష్కారం అయ్యాయని తెలిపారు. ఎస్ఎల్బీసీ ద్వారా 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నామని, డిండి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా 3 లక్షల 61,000 ఎకరాలకు నీటిని అందిస్తున్నామన్నారు. నల్గొండలో 5ఎకరాల విస్తీర్ణంలో 20 కోట్లతో నర్సింగ్ కళాశాల నిర్మాణాన్ని చేపట్టామని, ఇది ప్రారంభానికి సిద్ధంగా ఉందని తెలిపారు. రహదారుల అభివృద్ధిలో భాగంగా నల్గొండ జిల్లాలో 2024- 25లో 241.90 కిలో మీటర్ల రోడ్లు, బ్రిడ్జిల మరమ్మతులకు 512 కోట్ల 81 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ వేడుకలకు ఎమ్మెల్సీలు అలుగుబెల్లి నర్సిరెడ్డి, కోటిరెడ్డి, మున్సిపల్ చచైర్మెన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవార్,అదనపు కలెక్టర్లు టీ. పూర్ణచంద్ర, జె. శ్రీనివాస్, అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ , ఆర్డీఓ రవి హాజరయ్యారు.

చెక్కుల పంపిణీ....

ఈ సందర్భంగా మంత్రి వివిధ పథకాల కింద లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.డీఆర్డీ ద్వారా బ్యాంకు లింకేజీ కింద 355.34 కోట్ల రూపాయల చెక్కును, శ్రీనిధి పథకం కింద 25 కోట్ల 22 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. పరిశ్రమల శాఖ ద్వారా వాణిజ్య వాహనాలకు 11 లక్షల రూపాయల చెక్కును, మెప్మా ద్వారా 768. 30 లక్షల రూపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఉత్తమ సేవలందించిన ప్రభుత్వ అధికారులు, ఉద్యోగులకు మంత్రి ప్రశంస పత్రాలను అందజేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు...

స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఏర్పాటుచేసిన విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆయా శాఖలు వారు చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై స్టాల్స్ ను ఏర్పాటు చేయడం జరిగింది.

ఉత్తమ శకటంగా వ్యవసాయ శాఖ...

వివిధ శాఖల అభివృద్ధిని తెలిపే విధంగా ఆయా శాఖలు శకటాలను రూపొందించగా, మొదటి ఉత్తమ శకటంగా వ్యవసాయ శాఖ, రెండవ ఉత్తమ శకటంగా డిఆర్డిఏ, మూడవ ఉత్తమ శకటం గా వైద్య ఆరోగ్యశాఖ, నాల్గవ ఉత్తమ శకటం గా అటవీశాఖలు గెలుచుకున్నాయి.అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, తదితరులు ప్రభుత్వ స్టాల్స్ ను సందర్శించారు. అంతేకాక సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.

మిర్యాలగూడ : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం మిర్యాలగూడ డివిజన్లో ఘనంగా నిర్వహించారు ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు స్వచ్ఛంద సంస్థలు ఆయా రంగాల కార్యాలయాలు, కోర్టులో పోలీస్ స్టేషన్ లో జాతీయ జెండాను



మిర్యాలగూడ

ఎగరవేశారు ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డిఓ జి శ్రీనివాసరావు , తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ హరిబాబు డిఎస్పీ కార్యాలయంలో డిఎస్పి రాజశేఖర్ రాజు ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి నాగమణి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, మున్సిపాలిటీలో చైర్మన్ తిరునగర్ భార్గవ్, పోలీస్ స్టేషన్ లో సి ఐ లు సుధాకర్, నాగార్జున, ఎన్ ఎస్పీ కార్యాలయంలో ఎస్ఈ లక్ష్మణ్ నాయక్, ఎం ఈ ఓ కార్యాలయంలో ఎంఇఓ బాలాజీ నాయక్ విద్యాసంస్థలలో ప్రధానోపాధ్యాయులు ప్రిన్సిపాల్స్, కోర్టులో న్యాయమూర్తులు జాతీయ జెండా ను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో జూనియర్ సివిల్ జడ్జి స్వర్ణలత హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు.

శాలిగౌరారం : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శాలిగౌరారం మండలంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు,ప్రయివేటు కార్యాలయాల ఎదుట జాతీయ జెండాలను ఆయా శాఖల అధికారులు ఆవిష్కరించారు.తహసిల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ అబ్దుల్ సత్తార్ ,ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపిడివో జ్యోతి లక్ష్మి ,పోలీస్ స్టేషన్ వద్ద ఎస్సై డి సైదులు ,మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో సౌమ్య శృతి,సబ్ స్టేషన్ కార్యాలయంవద్ద ఏ ఈ శ్రీధర్,మార్కెట్ కమిటీ కార్యాలయం లో కార్యదర్శి చినా నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద మండలం వైద్యాధికారి శిల్ప,వివిధ గ్రామపంచాయతీ కార్యాలయాలు ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

నాంపల్లి: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గుగులోతు దేవ సింగ్, మండల పరిషత్ కార్యాలయంలో మేరీ స్వర్ణకుమారి, పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్పెక్టర్ శోభన్ బాబు, నాంపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి గంజి వెంకటేశం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు అజయ్ కుమార్, కేజీబీవీ పాఠశాలలో ప్రత్యేక అధికారిని విజయశ్రీ,, ఇతర ప్రభుత్వ కార్యాలయాలలో మండలంలోని గ్రామపంచాయతీలలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించి ప్రజలకు స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో మండల పంచాయతీ అధికారి ఝాన్సీ,



మిర్యాలగూడరూరల్

ఆర్ ఐ దయాకర్ రెడ్డి పాల్గొన్నారు.

మిర్యాలగూడ రూరల్: మిర్యాలగూడ పట్టణం లోని ఆదిత్య పాఠశాల లో 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండంట్ మారుతి అమరేందర్ రెడ్డి, భరతమాత, మహాత్మగాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం జాతీయ పతకావిష్కరణ చేశారు. ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకి బహుమతులు అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బంటు నాగరాజు, వైస్ ప్రిన్సిపాల్ కట్టా అనిత, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కేఎస్ఎం డిగ్రీకళాశాలలో

పట్టణంలోని కెఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ మల్గిరెడ్డి భీమార్జున రెడ్డి జాతీయ పతాకావిష్కరణ చేసి, ఎన్ సిసి విద్యార్థులు నిర్వహించిన సైనిక వందనాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో న్యాక్ సమన్వయ కర్త పి.నాగరాజు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో, ప్రభుత్వ కార్యాలయాల్లో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బి శ్రీనివాసరావు, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్, మండల కేంద్రంలోని పిఎసిఎస్‌లో చైర్మన్ జడ రాములు యాదవ్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై విజయ్‌కుమార్, గ్రామపంచాయతీలలో, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో సంబంధిత అధికారులు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వతంత్రం కోసం పోరాడిన త్యాగమూర్తులను కొనియాడారు.

కేతపల్లి : కేతేపల్లి మండలంలోని వివిధ మండల ప్రభుత్వ కార్యాలయంలో వివిధ గ్రామాల్లోని పాఠశాలల్లో పరిశ్రమలలో స్వచ్ఛంద సంస్థలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గురువారము అధికారులు, వివిధ పార్టీల నాయకులు ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ఎం మధుసూదన్ రెడ్డి మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో బి శ్రీనివాసరావు ప్రాథమిక మండల ప్రాథమిక వైద్య



చండూరు

ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ అర్చన సహకార సంఘంలో సీఈఓ వడ్డే నరసయ్య పోలీస్ స్టేషన్లో ఎస్ఐ శివతేజ జాతీయ జెండా ను ఎగరవేశారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండాను ప్రవేశారు. సందర్భంగా స్వతంత్ర సమరయోధులను త్యాగాలను స్మరించుకుంటూ విద్యార్థులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమాలలో వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు వివిధ పార్టీల రాజకీయ నాయకులు పాల్గొన్నారు.

చండూర్ : స్థానిక మున్సిపల్ కేంద్రంలోని అమరవీల స్తూపం వద్ద బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొత్తపాటి సతీష్ జెండా ఎగరవేసి మాట్లాడారు. అనంతరం స్వీట్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో చండూర్ మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్ , గుంటి వెంకటేశం, బి ఆర్ ఎస్ యూత్ అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావు, వార్డు అధ్యక్షులు భూతరాజు వెంకన్న, గణపతి, అబ్దుల్ అహద్, పున్న సైదులు, ఇరిగి రామకృష్ణ, ఇరిగి రామన్న, దశరథ,



చిట్యాల

నాయకులు రాపోలుజగదీశ్, ఇడికోజు నాగరాజు, కురుపాటిసుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాల : చిట్యాల పట్టణ కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలలో గురువారం ఘనంగా జరుపుకున్నారు. మున్సిపల్ కార్యాలయం లో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ కృష్ణ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ఎస్పీ జయలక్ష్మి, పోలీస్ స్టేషన్లో ఎస్సై ధర్మతో కలిసి సీఐ కె నాగరాజు, ప్రభుత్వ పాఠశాలలో హెడ్మాస్టర్ కరుణాకర్ రెడ్డి మార్కెట్ కార్యాలయంలో జానయ్య, గ్రంథాలయంలో అనిల్ కుమార్ ,పిఏసిఎస్ కార్యాలయం ముందు చైర్మన్ సుంకరి మల్లేష్ గౌడ్ తమ తమ కార్యాలయాల ముందు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కనకదుర్గ సెంటర్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు జడల చిన్న మల్లయ్య యాదవ్, టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భువనగిరి రోడ్డులో పట్టణ పార్టీ అధ్యక్షుడు పొన్నం లక్ష్మయ్య గౌడ్ జాతీయ జెండాలను



నకిరేకల్

ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య పాటి మాధవరెడ్డి, రేముడాల లింగస్వామి, జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వనమా వెంకటేశ్వర్లు ,స్థానిక నాయకులు ఏళ్ల చంద్రశేఖర్, గంటా శ్రీనివాసరెడ్డి, నారబోయిన శ్రీనివాస్, మేడిశెట్టి ఉమాశంకర్, సాగర్ల గోవర్ధన్ చికిలం మెట్ల అశోక్ ,మాస శ్రీనివాస్ , ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నకిరేకల్ పట్టణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు, వివిధ సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాలను ఎగురవేశారు. స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు నిర్వహించిన వేడుకల్లో ఎమ్మెల్యే వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ వేడుకల్లో పలువురు ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, స్థానిక నాయకులు పాల్గొన్నారు. వాసవి కపుల్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్లబ్ అధ్యక్షులు గుండా నరేందర్ కరుణ ఈ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు వీరవెల్లి రఘునాథ్, శ్రీనివాస్, శ్రీదేవి, గుండా గోపి, గజ్జల రామకృష్ణ, దేవర శెట్టి సత్యనారాయణ, పాలవరపు వెంకట శ్రీనివాస్, పబ్బతి శివ, స్వాతి, మీలా సత్యనారాయణ, గుండా శ్రీకాంత్, పారేపల్లి రవి, గర్రె మురళి, బెల్దే శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, ఉప్పల వెంకటేశ్వర్లు, కూరెళ్ల శ్రీనివాస్, ఉప్పల శివకృష్ణ, వజ్రపు సంతోష్ కుమార్, గుడిపాటి రవి, ఉప్పల రమేష్, బ్రహ్మదేవర రామకృష్ణ పాల్గొన్నారు. కాగా నకిరేకల్ మండలం నరసింహపురం గ్రామంలో మధుసూదన్ రెడ్డి అనే వ్యక్తి తన పంట పొలాల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి దేశ భక్తిని చాటుకున్నారు. పొలంలో జాతీయ జెండాల తోరణాలను కట్టి పొలం గట్టున ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. .

నార్కట్‌పల్లి : భారత స్వాతంత్ర్య 78వ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. స్వతంత్ర వేడుకలను పురస్కరించుకొని గురువారం మండల వ్యాప్తంగా మువ్వన్నెల జెండాను ప్రయివేటు, ప్రభుత్వ కార్యాలయంలో ఎగురవేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఎల్ వెంకటేశ్వరరావు, ఎంపీడీవో కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపీడీవో బి సుధాకర్ నాయక్, పోలీస్ స్టేషన్లో ఎస్సై క్రాంతి కుమార్, వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ అధికారి గిరిప్రసాద్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీఓ యాదయ్య, స్థానిక గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి సుభానుద్దీన్, జాతీయ జెండాను ఎదురవేశారు. ఈ వేడుకల్లో మాజీ సర్పంచులు దూది మెట్ల సత్తయ్య, పుల్లెంల అచ్చాలు, స్రవంతి, మాజీ ఎంపీటీసీలు శ్రీనివాస్‌రెడ్డి, ముత్తయ్య నాయబ్ తాసిల్దార్ ఆజం ఖాన్, శ్రీలత రెడ్డి, నాయకులు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ వ్యవసాయ అధికారిగా ఎడవల్లి గిరి ప్రసాద్



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

వ్యవసాయ శాఖలో ఉత్తమ సేవలందించినందుకు గాను స్థానిక మండల వ్యవసాయ అధికారి ఎడవల్లి గిరిప్రసాద్ కు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం నల్లగొండ పట్టణంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో జరిగిన కార్యక్రమంలోఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ఎస్పీ శరత్ చంద్ర పవర్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ చేతుల మీదుగా అందుకున్నారు. ఉత్తమ అధికారిగా ఎడవల్లి గిరి ప్రసాద్ అవార్డు పొందడం పట్ల వ్యవసాయ విస్తరణ అధికారులు ఎండి.యాకత్ అలీ, విజయలక్ష్మి, ఝాన్సీ, చర్లపల్లి శిరీష, రేగట్టె విష్ణువర్ధన్ రెడ్డి , రైతులు అభినందనలు తెలిపారు.

ఐలాపురం పంచాయతీ కార్యదర్శిపై దాడి

నవ తెలంగాణ- మిర్యాలగూడ రూరల్

స్వాతంత్ర్య దినోత్సవం రోజు పంచాయతీ కార్యదర్శిపై దాడి జరిగిన ఘటన మండలంలో గురువారం జరిగింది. మండలంలోని ఐలాపురం గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పనిచేస్తున్న సంధ్యారాణి స్వాతంత్ర్య దినోత్సవం సంద ర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆఫీస్‌లో కూర్చున్న సంధ్యారాణిపై అదే గ్రామానికి చెందిన బానావత్ శ్రీనివాస్, అశోక్‌లు అకారణంగా దాడి చేశారు. అడ్డుకోబోయిన ఆమె భర్తపైన దాడి చేశారు. శ్రీనివాస్ గతంలోనూ తనను ఇబ్బందులకు గురి చేశారని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కెనరా బ్యాంకు పై ఎగరని జాతీయ జెండా

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి నియోజకవర్గం కేంద్రంతో పాటు ఆయా గ్రామాలలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.వాడ వాడల, ప్రభుత్వ,ప్రైవేటు విద్యా ప్రభుత్వ కార్యాలయాల వద్ద త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి.స్వాతంత్ర్య వేడుకలు కన్నుల పండుగగా జరుపుకున్నారు. ఇంతవరకు బాగానే ఉంది కానీ , తుంగతుర్తి మండల కేంద్రంలోని కెనరా బ్యాంకు లో స్వాతంత్ర దినోత్సవ రోజున జాతీయ జెండా ఎగరలేదు. 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బ్యాంకు సిబ్బంది హాజరుకాకపోవడమే కాకుండా జాతీయ జెండాను అవమానపరిచారు.స్వాతంత్ర్య దినోత్సవం నాడే జాతీయ జెండాను అవమానపరిచారని స్థానికలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత బ్యాంకు మేనేజర్ ను వివరణ కోరగా మేము ఇప్పటివరకు కెనరా బ్యాంకులో జాతీయ జెండా ఎగరవేయలేదని, మాకు ఈ రోజు పాఠశాలలో స్కాలర్‌షిప్ ల చెక్కుల పంపిణీ ఉండడంతో జెండా ఎగరవేయలేదని, 26 జనవరి కి జెండావిష్కరణ చేద్దామని నిర్లక్ష్య ధోరణితో సమాధానం చెప్పడం గమనార్హం.

ఉత్తమ సామాజిక ఆరోగ్య అధికారిగా మాలోత్ బిచ్చునాయక్

నవతెలంగాణ-అర్వపల్లి



స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వహిస్తున్న మాలోత్ బిచ్చు నాయక్ కు ఉత్తమ సామాజిక ఆరోగ్య అధికారిగా ప్రశంసపత్రాన్ని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ డిఎంహెచ్ఓ కోటాచలంలో చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఎందరో త్యాగాల ఫలితం స్వాతంత్ర్యం

- స్వాతంత్ర్య ఫలితాలు అందరికి అందాలి
- పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపటమే నా లక్ష్యం
- రాష్ట్రంలోనే జిల్లాను అభివృద్ధి లో అగ్రగామిగా నిలుపుతా
- రాష్ట్ర నీటిపారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం, పౌర సరఫరాల
- శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



ఎం దరో మహ నీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం అని, స్వాతంత్ర్య ఫలితాలు అందరికి పంచాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ఆయన జాతీయ పతకాని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆవిష్కరించి, వందనాన్ని స్వీకరించి, జాతీయ గీతాన్ని, తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. తర్వాత పోలీస్ శాఖ వారిచే ఏర్పాటు చేసిన ఓపెన్ టాప్ వాహనం లో జిల్లా కలెక్టర్, ఎస్ పి లతో కలిసి సంప్రదాయ సిద్ధ పోలీస్ కవాతు స్వీకరించారు.వేడుకలు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలో మహాలక్ష్మి, ఆరోగ్య శ్రీ పథకాలను పేదలకు అందించామని పేర్కొన్నారు. జిల్లాలో మహాలక్ష్మి పథకం ద్వారా ఉచితంగా ఆర్ టి సి బస్సు లలో 1.29 కోట్ల మంది మహిళలు ఇప్పటి వరకు ప్రయాణించారని వీరికి 66.84 కోట్ల రూపాయల సబ్సిడీని ప్రభుత్వం చెల్లించినదని తెలిపారు. పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం ను అందించుటకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకాన్ని ఐదు లక్షల నుండి పది లక్షలకి పెంచినట్టు తెలిపారు. జిల్లాలో ఈ పథకం ద్వారా 19096 మంది చికిత్స పొందరాని తెలిపారు.పేదోళ్ల సొంత ఇంటి కలను నెరవేర్చుటకు ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద రాష్ట్రంలో 4.5 లక్షల ఇల్లులు నిర్మించుటకు ఇంటికి 5 లక్షల రూపాయలు చొప్పున ఇవ్వటం జరుగుతుందని చెప్పారు. హుజుర్ నగర్ ఆదర్శ కాలనిలో 2160 ఇండ్ల పున్నరుద్దరణ పనులు 74.80 కోట్లతో జరుగుతున్నాయని పేర్కొన్నారు.

అలాగే గ్యాస్ సిలిండర్ ని 500 రూపాయలకే అందిస్తున్నామని ఇప్పటి వరకు జిల్లాలో 1.48 లక్షల మంది లబ్ధిదారులకు 7 కోట్ల రూపాయల సబ్సిడీ తో 2.37 లక్షల గ్యాస్ సిలిండర్లు అందజేయటం జరిగిందని తెలిపారు. గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల విద్యుత్ ని ఉచితంగా అందజేయటం జరిగిందని జిల్లాలో 1.75 లక్షల కుటుంబాలకు 28.5 కోట్ల రూపాయలతో ఉచిత విద్యుత్ ని అందజేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు. జిల్లాలో రెండు విడుతలలో కలిపి 82,593 మంది రైతులకు 573 కోట్లు రుణ మాఫి చేసినట్టు వివరించారు.పౌర సరఫరాల శాఖ ద్వారా 3.24 లక్షల ఆహార భద్రత కార్డులకి నెలకి 5,946 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేయటం జరిగిందని,అలాగె 43,125 మంది రైతుల ద్వారా 530 కోట్లు విలువ గల 2,40,578 మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సేకరించినట్టు తెలిపారు.

నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి శాఖ ద్వారా జిల్లాలో 519.77 కోట్లతో ఎత్తిపోతల పథకాలు ఏర్పాటు చేయటం జరిగిందని, 418 కోట్లతో నాగార్జున సాగర్ ఎడమ కాలువ పనులు ఆధునీకరించటం జరిగిందని,144 కోట్లతో మూసి ప్రాజెక్ట్ కాలువల ఆధునీకరించటం జరిగిందని,244.45 కోట్లతో 20 చెక్ డ్యామ్ లు నిర్మించటం జరుగుతుందని వీటిలో 19 పూర్తి అయ్యాయని, జానపాడు ఎత్తి పోతల పథకం కింద 40 కోట్లతో 210 ఎకరాల భూమిని సేకరించటం జరిగిందని మంత్రి వివరించారు.అదేవిధంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల కింద 389.14 కోట్ల విలువగల చెక్కు లను 43,711 లబ్ధిదారులకు ఇవ్వటం జరిగిందని తెలిపారు.ధరణిలో జిల్లాలో 56,266 దరఖాస్తులు వచ్చాయని వాటిలో 94 శాతం పరిష్కరించామని చెప్పారు.

పంచాయతీ రాజ్ శాఖ ద్వారా జిల్లా లో ఆగస్టు 5 నుండి ఆగస్టు 9 వరకు స్వచ్ఛదనం -పచ్చదనం విజయవంతంగా చేయటం జరిగిందని పేర్కొన్నారు. ఉపాధిహామీ చట్టం ద్వారా 2,62,000 మందికి జాబ్ కార్డులు ఇవ్వటం జరిగిందని వీరికి 49,12,000 పని దినాలు ఉపాధి కల్పించామని దీనికి గాను 107.38 కోట్ల రూపాయలు చెల్లించామని,49,044 మందికి 36.94 కోట్లు పింఛన్ ఇవ్వటం జరుగుతుందిని,1057 సదరం సర్టిపికెట్స్ ఇచామని,బ్యాంక్ లింకేజి ద్వారా ఎస్‌జీహెచ్‌లకు 198.18 లక్షల రుణాలు ఇచ్చామనీ,9.92 కోట్ల వడ్డీ రుణ మాఫి చేయటం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో సి సి రోడ్లు, డి యమ్ ఎఫ్ టి, సి ఎస్ ఆర్ నిధుల ద్వారా 793 పనులకు 52.85 కోట్లు మంజూరు అయ్యాయని 617 పనులు పూర్తి చేశామని అలాగే జిల్లాలో ని ఐదు మున్సిపాల్టిలలో 108 కోట్లతో పనులు మంజూరు అయ్యాయని పనులు పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు.జిల్లాలో 24 పి హెచ్ సి,122 పల్లె దవాఖానాలు,5 పట్టణారోగ్య కేంద్రాలు,161 ఆరోగ్య కేంద్రాలు,1 జనరల్ అస్పత్రి,3 ఏరియా ఆస్పిటల్స్,1 సి హెచ్ సి లు ఉన్నాయన్నారు. జిల్లా పోలీస్ లు అనుక్షణం పనిచేస్తూ ప్రజలకు మెరుగైన భద్రత, రక్షణ కల్పిస్తునరాని, గంజాయి, ఇతర నార్కోటిక్ డ్రగ్స్ పదార్థాలపై ఉక్కుపాదం మోపి అణిచివేయాలని, డ్రగ్స్ రహిత సమాజానికి ప్రజలలో అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. జిల్లా అభివృద్ధి కి సహకరిస్తున్న ముఖ్యమంత్రి కి , ఎమ్మెల్యే లకి , ఏమ్మెల్సీ లకి , ఎంపి లకి, స్థానిక ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు, పాత్రికేయులకు, జిల్లా అధికార యంత్రాగానికి శుభాభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మొదటి సారిగా మంత్రి హెూదాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో పాల్గొనటం చాలా సంతోషం గా ఉందని పేర్కొన్నారు.నన్ను 6 సార్లు ఏమ్మెల్యే గా, ఒకసారి ఎంపి గా, గెలిపించారాని ఈ అదృష్టం కల్పించిన జిల్లా ప్రజలకు ధన్యవాదములు తెలిపారు.జిల్లాను రాష్ట్రం లోనే అగ్రగామిగా నిలుపుతానని, జిల్లా ప్రజల జీవితాలలో వెలుగు నింపటమే తన లక్ష్యమన్నారు.ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులైన సూర్యాపేట నివాసి అంజయ్య, గరిడేపల్లి నివాసి పుల్లారెడ్డి, సూర్యాపేట నివాసి జానకి రాములను ఆయన సన్మానం చేశారు.52.44 కోట్ల రూపాయల చెక్కు ని స్వయం సహాయక సంఘాల వారికి,35.36 కోట్ల రూపాయల చెక్కును మెప్మా వారికి మంత్రి అందజేశారు. అనంతరం విద్యార్థులచే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను విక్షించి విద్యార్థులతో ఫొటోలు దిగి ప్రోత్సాహించారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్ పి నాగశ్వరరావు,ఆర్ డి ఓ వేణు మాధవ్,జడ్పీ సి ఈ ఓ అప్పారావు, డి పి ఓ యాదగిరి, డి డబ్ల్యూ ఓ నరసింహ రావు, డి టి డి ఓ శంకర్, డి ఈ ఓ ఆశోక్, ప్రజాప్రతినిధులు, నాయకులు,ఉద్యోగులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయం ప్రభుత్వ పాఠశాలను ప్రవేట్ పాఠశాలలో జాతీయ జెండా ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జె శ్రీనివాసులు, మండల ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి జీ శ్రీధర్ రెడ్డి , పోలీస్ స్టేషన్లో ఎస్ఐ సిహెచ్ బాలకృష్ణ, విద్యుత్ కార్యాలయంలో ఏఈ శ్రీకాంత్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో మల్లారెడ్డి, పశు వైద్యాధికారి అర్జున్ వివిధ శాఖల చెందిన అధికారులు జెండాను ఆవిష్కరించారు. తహీసల్దార్ కార్యాలయంలో రిటైర్మెంట్ కాబోతున్న కార్యాలయం అటెండర్ లాల్ మహమ్మద్‌ను సన్మానించారు. పెన్నులను పుస్తకాలను అందజేశారు. పోలీస్ స్టేషన్ లో ఎస్సై విద్యార్థులకు పెన్నులను పుస్తకాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి పవన్ కుమార్, ఏపిఎం మల్లేష్, ఉపేందర్, నరసింహ రాజు , ఆర్ ఐ వెంకట్ రెడ్డి జలంధర్ ఏఈవోలు శోభారాణి సత్యం పలువురు అధికారులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూర్ ఎస్ : మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి నాగేంద్ర శర్మ ,తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ వినోద్ కుమార్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వై సైదులు, వ్యవసాయ అధికారి కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి దివ్య జెండా ఆవిష్కరించారు.

నేరేడుచర్ల :78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మున్సిపాలిటీ, మండల పరిధి లోని వాడవాడలా ఘనంగా నిర్వహించారు. పురపాలక సంఘ కార్యాలయంలో, మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ మౌనిక, మండల పరిషత్ కార్యాలయంలో,స్పెషల్ ఆఫీసర్ ఎస్.మోహన్ బాబు,పోలీస్ స్టేషన్లో ఎస్ఐ రవీందర్ నాయక్,వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో మార్కెట చైర్మెన్ బెల్లంకొండ విజయలక్ష్మి,మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఏఓ జావేద్,పలు ప్రభుత్వ కార్యాలయాలు,పలు ప్రభుత్వ పాఠశాలలో, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్వాతంత్ర సమరయోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఆయా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ అలక సరిత, కొనతం చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ వైస్ చైర్మెన్ తాళ్ల సురేష్ రెడ్డి, ప్రభుత్వ అధికారులు,అఖిల పక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండల కేంద్రం తో పాటు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలలో డెబ్బై ఎనిమిదవ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ లో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీను నాయక్,తహశీల్దార్ కార్యాలయం లో అమీన్ సింగ్,ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక అధికారి నాగయ్య ఎంపీడీఓ సత్యనారాయణ రెడ్డి,వ్యవసాయ అధికారి కార్యాలయం లో వ్యవసాయ అధికారి వికాస్ పాటిల్ , కస్తూరి భా గాంధీ గురుకుల పాఠశాలలోతేజశ్రీ, వెలుగు ప్రాజెక్టు కార్యాలయం లో మండల సమాఖ్య అధ్యక్షురాలు లక్ష్మీ మైసయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఆపార్టీ మండల అధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు, బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎస్ ఏ రజాక్, బి జె పీ కార్యాలయం లో ఆ పార్టీ మండల అధ్యక్షుడు భూతం సాగర్ లు జాతీయ జెండా ఆవిష్కరణ చేసి ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు.ఈ మేరకు పలు ప్రభుత్వ ప్రైవేటు కార్యాల యాలలో జాతీయ జెండాలను ఎగురవేసి పంద్రాగస్టు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు ఆవరణలో జడ్జి ఫర్వీన్ కౌసర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కంట్లమయ్య, ఎంపీడీవో కార్యాలయంలో మండల స్పెషలాఫీసర్ జగ్గు నాయక్, పోలీస్ స్టేషన్‌లో సీఐ శ్రీను నాయక్, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో బాలకృష్ణ, ప్రభుత్వ వైద్య కళాశాలలో డాక్టర్ నిర్మల్ కుమార్, విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి లింగయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలుర బాలికల పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్. కవిత సబ్ ట్రెజరీ ఆఫీస్ కార్యాలయంలో ఎస్ టి ఓ. విద్యాసాగర్, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ శ్రీజ, రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో డీసీసీబీ ఉమ్మడి జిల్లా డైరెక్టర్, సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, గ్రంథాలయంలో లైబ్రేరియన్ రంగారావు, ఉపాధి హామీ కార్యాలయంలో ఏపీవో కృష్ణ, వెలుగు కార్యాలయంలో ఏపీఎం నరసయ్య పశు వైద్యశాలలో డాక్టర్ రవి కుమార్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ సభ్యులు గుడిపాటి నరసయ్య, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు తాటికొండ సీతయ్య, సిపిఎం పార్టీ కార్యాలయంలో కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, విద వివిధ సంఘాల అధ్యక్షులు జాతీయ జెండాను ఎగరవేయగా, ప్రభుత్వ జూనియర్ కళాశాల, మైనార్టీ, కస్తూరిబా గాంధీ, గిరిజన బాలికల పాఠశాలలో, బీసీ గురుకుల పాఠశాలలో, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్స్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు.

చివ్వెంల : ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమే ద్వారానే మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని మండల ప్రత్యేక అధికారి జగదీశ్వర్ రెడ్డి, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. గురువారం తహసీల్దార్, ఎంపీడీఓ, సింగిల్ విండో, ప్రభుత్వ హాస్పిటల్, ఇతర కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి అమర వీరులకు నివాళులర్పించి మాట్లాడారు. గాంధీ మహాత్ముడు, బాలగంగాధర్ తిలక్, నేతాజీ సుభాష్ చంద్ర బోస్, వీరనారి ఝాన్సీ లక్ష్మీబాయి ఎందరో మహనీయులు తెల్లదొరల పాలనకు చరమగీతం పాడుతూ 1947 ఆగస్టు 15వ తేదీన భారతమాత స్వేచ్ఛ వాయువులను పీల్చుకుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్, సింగిల్ విండో సీఈఓ వాసు, ఆర్ ఐ లు శ్రావణి, శ్రీను, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

నూతనకల్: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శి



నూతనకల్...

వివిధ ప్రభుత్వ, ప్రవేట్ కార్యాలయాల ఆవరణంలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్ శ్రవణ్,ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేక అధికారి ఎం బాలు, పోలీస్ స్టేషన్‌లో స్ ఐ మహేంద్రనాథ్,మండల విద్యాశాఖ కార్యాలయంలో మండల విద్యాశాఖ అధికారి రాముల నాయక్ మండల పశు వైద్య కార్యాలయంలో డాక్టర్ రవి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్య అధికారిని ఆశ్రితరెడ్డి పిఎసిఎస్ కార్యాలయంలో చైర్పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి టిఆర్ఎస్ కార్యాలయంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లైన్స్ క్లబ్ అధ్యక్షుడు నారాయణరెడ్డి శ్రీ మాత పారామెడికల్ కళాశాలలో కరస్పాండెంట్ నాగులు మీరా విజయ మేరీ హై స్కూల్లో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ నాగార్జున ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ వివిధ ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు జెండాను ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి రెవిన్యూ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది పంచాయతీ సిబ్బంది కాంగ్రెస్ పార్టీ నాయకులు సురకంటి చంద్రారెడ్డి పగిళ్ల అశోక్ రెడ్డి కట్ట మల్లారెడ్డి బొడ్డు పెళ్లి అంజయ్య కొంపల్లి మల్లారెడ్డి పాండవుల లింగయ్య గుగులోతు కృష్ణా నాయక్ జట్టంగి గణేష్ దేవి రెడ్డి నర్సిరెడ్డి, బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షుడు కనకటి మహేష్ నాయకులు బత్తుల విజయ్ కుమార్ విద్యాసాగర్ బిక్కి బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎగిరింది... త్రివర్ణ పతాకం, ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

తిరుమలగిరి: తిరుమలగిరిలో పలు ప్రభుత్వ కార్యాయాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తిరుమలగిరి మండల కేంద్రంతో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 78 జాతీయ జెండా ఆవిష్కరణ వేడుకలను ఘనంగా పతాకాన్ని ఎగురవేసి నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న ఎన్నో ప్రభుత్వాలు పరిపాలన కొనసాగించినప్పటికిని అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంలో భారతదేశం రాణిస్తున్నప్పటికిని విభిన్న రాజకీయాల నేపథ్యంలో పరిపాలన ప్రజాపాలనకు సౌలభ్యంగా లేకపోవడం వలన ఎదురయ్యేటి వంటి సమస్యలను ప్రజానికం ఎదుర్కొంటూ వస్తున్న నేపథ్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం శుభపరిణామని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. పలు ప్రభుత్వ కార్యాలయంలో తహశీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్ జానీ మహమ్మద్, పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ వి సురేష్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లాజర్, పురపాలక సంఘ కార్యాలయంలో చైర్మన్ శాగంటి అనసూయ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి మల్లెల వందన,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తుంగతుర్తి శాసనసభ్యులు మండల



తిరుమలగిరి.....

సామేల్, పలు రాజకీయ పార్టీల కార్యాలయంలో ఆయా అధ్యక్షులు, ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) ఆధ్వర్యంలో అధ్యక్షులు బైరబోయిన వెంకటేశ్వర్లు, పలు పాఠశాలల్లో, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, యూనియన్ సంఘాల ఆధ్వర్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాలలో జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

కోదాడరూరల్: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రగతి మహిళా మండలి కార్యాలయ ఆవరణలో, వ్యవసాయ మార్కెట్ కార్యాలయ ఆవరణలో, మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో, గాంధీ పార్క్, గ్రంథాలయ ఆవరణలో, తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో, ఆర్డీవో కార్యాలయ ఆవరణలో, ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో, ఎమ్మెల్యే నివాస ఆవరణలలో అధికారులు ఏర్పాటు



కోదాడరూరల్...

చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ఎగరవేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డులో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన 100 అడుగుల జాతీయ జెండాను ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్స్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ పారసీతయ్య పాల్గొన్నారు.

పెన్ పహాడ్: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, మండలంలోని అన్ని గ్రామాల జీపి కార్యాలయాలలో, ప్రభుత్వ పాఠశాలల్లో, వాణిజ్య వ్యాపార సంస్థల్లో జెండా ఎగురవేసి నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహసీల్దార్ ధరావత్ లాలునాయక్, ఎంపిడిఒ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాములు, స్థానిక పోలిస్ స్టేషన్‌లో ఎస్సై పెరిక రవీందర్, వ్యవసాయ కార్యాలయంలో ఏవో కృష్ణసందీప్, పిఎసిఎస్ కార్యాలయాలలో చైర్మెన్లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, వెటర్నరీ ఆసుపత్రిలో వైద్యాధికారి వెంకన్న, రైతు వేదికల్లో ఏఈవోలు సంధ్య, గోపి, మనోజ్, సుష్మ రేణుక, కస్తూర్బా ఆశ్రమ పాఠశాలల్లో ఎస్వో ఆసియా జబీన్, పీహెచ్సీలో డాక్టర్ స్రవంతి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జంజనాల వెంకటేశ్వరరావు, ఎంపీవో దాసరి సంజీవయ్య, ఏపీఎం ధరావత్ అజయ్ నాయక్, ఏపిఓ రవి, సూపెరిడెంట్ బాణాల శ్రీనివాస్, ఆర్ఐలు రంజిత్ రెడ్డి, అజీజ్, సీనియర్ అసిస్టెంట్ రాధ, కోఆప్షన్ సభ్యులు షేక్ రఫీ, తూముల సాయి, దాసరి శ్రీను, ఒగ్గు గోపి పాల్గొన్నారు.

చిలుకూరు: 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. జెడ్పీ పాఠశాలలో హెచ్ఎం గుండు ఆదినారాయణ శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి సర్వయ్య పిఏసిఎస్‌లో చైర్మెన్ అలస కాని జనార్ధన్ వెటర్నరీ హాస్పిటల్‌లో వెటర్నరీ డాక్టర్ వీరారెడ్డి చిలుకూరు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ సురభి రాంబాబు వ్యవసాయ కార్యాలయంలో ఏవో శ్రీధర్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో గిరిబాబు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ ధ్రువ కుమార్ ప్రెస్ క్లబ్‌లో చైర్మెన్ మల్లం వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఎగరవేశారు.

మునగాల : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు, ఎంపిండిఓ రమేష్ దీన్‌దయాళ్, సిఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, ఎల్ 33 ఎత్తిపోతల చైర్మన్ మేదరమెట్ల వెంకటేశ్వర రావు, కొక్కిరేణి. మునగాల. తాడువాయి. ఆకుపాముల సింగిల్ విండో చైర్మన్లు చందా చంద్రయ్యకం దిబండ సత్యనారాయణ, తొగరు సీతారాములు, వల్లపురెడ్డి రామిరెడ్డి పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : పట్టణంలోని మున్సిపాలిటీలో చైర్మెన్ గెల్లి అర్చన రవి జాతీయ జెండా ఎగరవేశారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాసులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి పోలీస్ సిఐ కార్యాలయంలో సిఐ చరమందరాజు ఎక్సైజ్ శాఖ కార్యాలయంలో సీఐ నాగార్జున రెడ్డి అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఫైర్ ఆఫీసర్ సుబ్బా రామిరెడ్డి కాంగ్రెస్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జునరావు, బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి ప్రభుత్వ ప్రయివేట్ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండాను ఎగరవేశారు దేశ స్వాతంత్ర పోరాటంలో అసువులు బాసిన మరి త్యాగాలు చేసిన వీరుల గురించి ఉపన్యసించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మెన్ కోతి సంపత్‌రెడ్డి ఎండి అజీజ్ భాష మన్సూర్ అలీ పాల్గొన్నారు.

చింతలపాలెం: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పోలీసు ఠానాలో ఎస్సై సైదిరెడ్డి, అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిఒ జగదీష్ కుమార్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సురేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, వ్యవసాయ కార్యాలయంలో ఏఈఓ రియాజ్, ఆయా గ్రామ పంచాయతీలలో గ్రామపంచాయతీల ప్రత్యేక అధికారులు, ప్రెస్‌క్లబ్‌లో ప్రెస్ అధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

స్వాతంత్ర్య ఫలాలు అట్టడుగు వర్గాలకు అందించాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



స్వాతంత్ర్య ఫలాలు అడుగు వర్గాలకు అందినప్పుడే దేశానికి నిజమైన స్వాతంత్రం వచ్చినట్లు అని సిపిఐఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ జిల్లా కార్యాలయం లో జాతీయ జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. అనేకమంది స్వాతంత్ర్య సమరయోధుల బలిదానం మూలంగా దేశానికి స్వాతంత్రం వచ్చిందన్నారు. ఈ దేశంలో ఉన్న సహజ సంపద మొత్తం ప్రజలకు చెందాల్సి ఉండగా దానికి భిన్నంగా కార్పొరేట్ శక్తులకు ప్రజల సంపదను అప్పనంగా కట్టబెడుతున్నారని అన్నారు. ఈ దేశం నుండి కార్పొరేట్ శక్తులను తరిమి కొట్టడం ద్వారానే ప్రజలకు సంపదలో వాటా వస్తుందన్నారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి అధికారంలోకి వచ్చిన పాలకులు భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగాన్ని, లౌకికత్వాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టి పల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, జిల్లపల్లి నరసింహారావు, దండా వెంకటరెడ్డి, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన పోయిన శేఖర్, చిన్నపంగా నరసయ్య, మేఘన బోయిన సైదమ్మ, కొప్పుల రజిత, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ములకలపల్లి రాములు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం, రాంబాబు, సిపిఎం వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, నాయకులు అర్వపల్లి లింగయ్య,మామిడి సుందరయ్య,మామిడి పుల్లయ్య, కప్పల సత్యం తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్య దినోత్సవం

నవతెలంగాణ- సూర్యాపేటరూరల్



మహనీయుల త్యాగ ఫలితమే స్వా తంత్ర్యానికి నిదర్శనం అని,ఆ ఫలాలు మనం నేడు అనుభవిస్తున్నామని కాంగ్రెస్ యువ నాయకులు య లగబోయిన మధు యాదవ్, నాగరాజ్ యాదవ్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్యాపేట మునిసిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ . విద్యార్థులను చదువులో ప్రోత్సహిస్తే వారు ఉన్నతంగా చదివి ఉన్నత స్థానంలో పయనిస్తారని.. వారికి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గంగాభవాని, ఎల్గూరి వెంకటేశం, వీరయ్య గౌడ్, వినోద్, హుస్సేన్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

యండ్లపల్లి,ఇమాంపేట పంచాయతీ సెక్రెటరీ లకు ఉత్తమ అవార్డులు

నవతెలంగాణ-సూర్యపేట రూరల్



సూర్యాపేట మండల పరిధిలోని యండ్లపల్లి, ఇమాంపేట గ్రామ పంచాయతీ సెక్రెటరీ విధి నిర్వహణలో భాగంగా ఉత్తమ సేవలు అభినం దించినందుకు 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీలు యండ్లపల్లి విజయ కుమారి, ఇమాంపేట జ్యోత్స్న మాట్లాడుతూ.. ఉత్తమ సేవా అవార్డులు లభించడం గర్వించదగ్గ విషయం అన్నారు. కష్టపడి పనిచేసిన వారికి తప్పక గుర్తింపు లభిస్తుందని వారు తెలిపారు. జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డును యండ్లపల్లి విజయకుమారి, ఇమాంపేట జ్యోత్స్న మండల పరిధిలోని పంచాయతీ సెక్రెటరీలు అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రత్యేకంగా అభినందించారు.



స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం స్థానిక దిగుమతి హమాలి వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో మాజీ కౌన్సిలర్ పోలేబొయిన నర్సయ్య యాదవ్ ఆధ్వర్యంలో హమాలి వర్కర్స్ యూనియన్ సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. హమాలి వర్కర్స్ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,చకిలం రాజేశ్వరరావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న రైటర్ శేఖర్

నవతెలంగాణ-నాగారం



నాగారం మండల కేంద్రంలోనీ పోలీస్ స్టేషన్లో రైటర్ గా విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శేఖర్ గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును ప్రశంసా పత్రమును అందుకున్నారు. విధి నిర్వహణలో భాగంగా ప్రజలకు ఉత్తమ సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డులను అందజేస్తారనీ నాగారం పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ ఉత్తమ అవార్డును అందుకోవడం గర్వించదగ్గ విషయమని ఎస్సై ఎం ఐలయ్య తెలిపారు.

రక్తదాన-శిబిరం ప్రారంభం



నవతెలంగాణ-ఆత్మకూరు(ఎం)

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తలసేమియాతో బాధపడుతున్న చిన్నారుల కోసం మాతృదేవోభవ పితృదేవోభవ స్వచ్ఛంద సేవా సంస్థ సహకారంతో గురువారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని మండల సబ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య ప్రారంభించి రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు సరియైన సమయంలో రక్తతం అందకపోవడంతో చిన్నారులు మృతి చెందుతున్నారని, యువత ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణాలు కాపాడుటకు కృషి చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ సైదులు పోలీసు అధికారులు రామచందర్, ఆంజనేయులు, మాజీ ప్రజా ప్రతినిధులు, యువజన సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బడి బాగుంటేనే ఊరు బాగుంటుంది

- గుజ్జ పీఏసీఎస్ చైర్మెన్ దోడ యాడిరెడ్డి



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

బడి బాగుంటేనే ఊరు బాగుంటుందని గుజ్జ పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గుజ్జ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం తన సంవత్సర గౌరవేతనం రూ.60వేల విలువైన సౌండ్ బాక్స్‌లు, కంప్యూటర్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డికి అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలన్నదే తన లక్ష్యమన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు యాదిరెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నర్సిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం, మాజీ సర్పంచ్‌లు శ్రీపతి రాంరెడ్డి, చాడ నర్సింహా, మైల యాదవ రెడ్డి, చిమిర్యాల మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ ఎర్ర శ్రీశైలం పాల్గొన్నారు.

రాష్ట్రంలో శరవేగంగా అభివృద్ధి

- ప్రజా సంక్షేమం దేశానికే తలమానికం
- రాష్ట్ర శాసన పరిషత్ చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి
- జిల్లా వ్యాప్తంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాసంక్షేమం కోసం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో రాష్ట్రం శరవేగంతో అభివృద్ధి చెందుతూ దేశంలోనే తలమానికంగా ఉంటున్నదని తెలంగాణ రాష్ట్ర శాసన పరిషత్ చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గురువారం 78వ భారత స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన వేడుకలలో ఆయన జాతీయ పతాకావిష్కరణ గావించి పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజలందరికీ 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల చింతకే ప్రభుత్వ యంత్రాంగం వెళ్లి ప్రభుత్వం ప్రకటించిన అభయాస్తం 6 గ్యారంటీల పథకాలను ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించేందుకు ప్రజా పలన కార్యక్రమం ప్రారంభించింది అన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సులలో 61 లక్షల 21 వేల 544 మహిళా ప్రయాణికులకు ఉచిత ప్రయాణం కల్పించడం జరిగిందన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా ఇప్పటివరకు 19 కోట్ల 89 లక్షల 83 వేల రూపాయల విలువ గల విద్యుత్తును రూ1,41,810 మంది వినియోగదారులకు జీరో బిల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. వ్యవసాయం రెండు లక్షల లోపు ఉన్న వారందరికీ రుణమాఫీ చేశామన్నారు. జిల్లాలో 1,31,185 మంది రైతులకు బీమా చేయడం జరిగిందన్నారు. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్



భువనగిరి కలెక్టరేట్..

నిధి పథకం ద్వారా జిల్లాలోఇప్పటివరకు 17 విడుతలలో పెట్టుబడి సహాయ నిమిత్తము మొత్తం రూ. 341 కోట్ల 34 లక్షల ను కేంద్ర ప్రభుత్వం ద్వారా అర్హులైన రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగినదన్నారు. ఉద్యానవన శాఖ ద్వారా జిల్లాలో 3536 ఎకరాలకు 10 కోట్ల 17 లక్షల రూపాయల సబ్సిడీ మంజూరు జరిగిందన్నారు. పోలీస్ శాఖ శాంతి భద్రతలను పటిష్టంగా నిర్వహిస్తున్నారని తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు మన్నె గోపాల్ రెడ్డి కి సన్మానం చేశారు. వివిద శకటాల ప్రదర్శన గొప్పగా సాగింది. అలాగే పలు రుణాల చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు.

స్వచ్ఛదనం-పచ్చదనం కార్యక్రమంలో అగ్రభాగాన నిలిచిన తుక్కాపూర్, నర్సాపూర్ గ్రామాలు బహుమతులు అందుకొన్నాయి. ఇంటింటా ఇన్నోవేటర్లో ఆవిష్కర్తలకు మెమెంటోలు అందజేశారు. శకటాల ప్రదర్శనలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ మొదటి బహుమతి, వ్యవసాయ శాఖ రెండవ బహుమతి, విద్యా శాఖ మూడవ బహుమతి అందుకున్నాయి. పలు పథకాలపై స్టాల్స్ రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, శాసనమండలి సభ్యులు చింతపండు నవీన్ కుమార్ (తీన్మార్ మల్లన్న), భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే, డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్షాలోమ్, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ కార్యాలయంలోభారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే జాతీయ పతాకావిష్కరణ గావించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె.గంగాధర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో జిల్లా కలెక్టరు హనుమంత్ కే జెండగే జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు కె గంగాధర్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన ప్రసాద్, జిల్లా అధికారులు



భువనగిరి..

హాజరు కాగా, బిఆర్ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి , ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్, రూరల్ పోలీస్ స్టేషన్లో సంతోష్ కుమార్, మండలంలోని ప్రాథమిక పాఠశాలలో, ప్రాథమికోన్నత పాఠశాలలు, ఉన్నత పాఠశాలలో ఆయ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, స్వచ్ఛంద సంస్థల నాయకులు, ప్రతినిధులు, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం గురువారం ఘనంగా జండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సబిత, ఎంపీడీవో నవీన్ కుమార్, మాజీ ఎంపిటిసిలు కర్రే విజయ వీరయ్య, ఎర్ర పోశయ్య తదితరులు పాల్గొన్నారు. యాదగిరిగుట్ట ఎమ్మార్వో కార్యాలయంలో జెండాఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో వెంకటేశ్వర్లు, నాయబ్ తాసిల్దార్ నరసింహారావు పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: ఆలేరు శాసనసభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు గురువారం అరుదైన గౌరవం లభించింది. జనగామ జిల్లా కేంద్రంలో ధర్మకంచ మినీ స్టేడియంలో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జనగామ జిల్లా పోలీస్ యంత్రాంగం గౌరవ వందనం స్వీకరించారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో హాజరై జెండా ఆవిష్కరించాల్సి ఉండగా, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి జిల్లా కేంద్రంలో జెండా ఆవిష్కరణకు హాజరు కావాల్సి ఉండడంతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సూచనలతో జనగామ జిల్లా కేంద్రంలో బిర్లా ఐలయ్య హాజరు కావాల్సి వచ్చినట్లు తెలుస్తుంది. వివిధ శాఖలకు సంబంధించిన ఉత్తమ ఉద్యోగులకు, అవార్డులు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషతో కలిసి సందర్శించారు. అనంతరం పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

ఆత్మకూరు(ఎం): స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో గురువారం జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవికుమార్



ఆలేరు టౌన్..

మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి రాజారాం, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ కృష్ణయ్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వంశీకృష్ణ, మండల విద్యుత్ కార్యాలయంలో ఏఈ ప్రభాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ ప్రత్యేక అధికారి రాములు నాయక్, పిఏసిఎస్ కార్యాలయంలో చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి జిల్లాపరిషత్ వెలుగు కార్యాలయంలో ఏపీఎం పకీరయ్య ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మాధవరెడ్డి సరస్వతి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ పంజాల నరసయ్య బ్రిలియంట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కరస్పాండెంట్ ప్రతి కంఠం పావని కోటేశ్వరి కాంగ్రెస్ పార్టీ మండలకార్యాలయంలో అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి బిఆర్ఎస్ పార్టీమండల కార్యాలయంలో అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ బిజెపి పార్టీ మండల కార్యాలయంలో అధ్యక్షులు గజరాజ్ కాశీనాథ్ గౌడ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు పంజాల నరసయ్య గౌడ్ నేతాజీ యువజన మండలి కార్యాలయంలో అధ్యక్షులు ప్రతి కంఠం చంతన్ రాజు శివాజీ యూత్ కార్యాలయంలో అధ్యక్షులు కోరే మల్లేశం మండల విశ్వబ్రాహ్మణ కార్యాలయంలో అధ్యక్షులు సిద్ధి విజయ్ కుమార్ కురుమ సంఘం కార్యాలయంలో అధ్యక్షులు మజ్జిగ రాంబాబు ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు బొడిగె వెంకటేష్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్, ప్రతి కంఠం పూర్ణచందర్ రాజు, కొడితే నరేందర్ గుప్తా, యాస కవిత ఇంద్రారెడ్డి, జన్నాయి కోడే నగేష్, దొంతర బోయిన నవ్య భాస్కర్, నాయకులు భాషబోయిన పాపయ్య, వేముల బిక్షం కోరె బిక్షపతి, గడ్డం దశరథ, బత్తిని ఉప్పలయ్య, పాల్గొన్నారు.

గుండాల: మండల కేంద్రంతో పాటు, అన్ని గ్రామాల్లో 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఎన్ జలకుమారి, ఎంపీడీవో కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి గూడ వెంకటేశ్వర్లు, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ లింగాల భిక్షం గౌడ్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ జీ సైదులు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఏలూరి రామ్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు ఎండీ ఖలీల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు గంధం



ఆత్మకూర్(ఎం)..

చంద్రకళ, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సురేష్ కుమార్,కేజీబీవీలో ఎస్ఓ విజయలక్ష్మి,బీసీ బాలుర హాస్టల్ లో వార్డెన్ కిరణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ హైమావతి, పశు వైద్యశాలలో డాక్టర్ ప్రత్యూషలు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాలలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈరసరపు యాదగిరి గౌడ్, మాజీ జెడ్పీటీసీ మందడి రామకృష్ణారెడ్డి,పీఏసీఎస్ వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మిపొడిశెట్టి వెంకన్న, గిరికత్తుల శ్రీనివాస్, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిందం ప్రకాష్, ఇమ్మడి దశరథ,మద్దెపురం రాజు,దార సైదులు,డిప్యూటీ తహశీల్దార్ ఎన్ నీలిమ, ఎంఆర్ఐ ఏ అనసూర్య పాల్గొన్నారు.

అడ్డగూడూర్ :స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శంకరయ్య, పోలీస్ స్టేషన్లో ఎస్సై నాగరాజు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ శేషగిరిరావు, సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రమ, కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో ఎస్ ఓ సరిత, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు పొలబోయిన లింగయ్య యాదవ్, బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు సైదులు, జెండా ఆవిష్కరించి ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణ పాల్గొన్నారు.

రామన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక కోర్టుల సముదాయాల ఆవరణలో న్యాయమూర్తులు ప్రదీప్, చందన తహసిల్దార్ కార్యాలయావరణలో తహసిల్దార్ లాల్ బహదూర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భూక్య యాకుబ్ నాయక్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో సిఐ ఎన్ వెంకటేశ్వర్లు, ఎస్సై పి మల్లయ్య ప్రభుత్వాసుపత్రిలో సూపరిండెంట్ డాక్టర్ వీరన్న, మేరు సంఘం వద్ద లవణం ఉపేందర్, మత్స్య పారిశ్రామిక సహకార సంఘం వద్ద అధ్యక్షులు కందుల హనుమంతు, కాటన్ చేనేత సహకార సంఘం వద్ద అధ్యక్షులు జేల్లా వెంకటేష్, పద్మశాలి కాలనీలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద నకిరేకంటి మొగులయ్య, నెహ్రూ విగ్రహం వద్ద గోదాసు పృథ్వీరాజ్, గాంధీ విగ్రహం వద్ద కొంపల్లి విజయానందం, వెలుగు కార్యాలయం వద్ద ఏపీఎం



చౌటుప్పల్..

రాంప్రసాద్, ఉపాధి హామీ కార్యాలయం ఏపీవో వద్ద వెంకన్న, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో, కార్యాలయాల్లో ఆయా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్లు మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. స్వీట్స్ పంపిణీ చేశారు. రిటైర్డ్ ఆర్మీ అధికారి కృష్ణారెడ్డిని తహసిల్దార్ లాల్ బహదూర్ సత్కరించారు. మండలంలోని వెల్లంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తరగతుల వారిగా ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులకు 2వేలు, వెయ్యి రూపాయలు చొప్పున నగదు పురస్కారాలను గ్రామ మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి ప్రదానం చేశారు.

చౌటుప్పల్: ఆర్డీఓ కార్యాలయం ముందు ఆర్డీఓ శేఖర్‌రెడ్డి జాతీయ జెండావిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం ముందు చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, సీపీఐ(ఎం) కార్యాలయం ముందు పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం ముందు రాజీవ్ స్మారక ట్రస్టు చైర్మన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి, బీఆర్ఎస్ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల అధ్యక్షులు గిరికటి నిరంజన్‌గౌడ్, టీడీపీ కార్యాలయం ముందు ఆ పార్టీ మండల అధ్యక్షులు బడుగు లక్ష్మయ్య సింగిల్‌విండో కార్యాలయం ముందు చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల వ్యవసాయ కార్యాలయం ముందు వ్యవసాయాధికారి ముత్యాల నాగరాజు, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం ముందు కార్యదర్శి రవీందర్‌రెడ్డి, గురుకుల బాలికల పాఠశాల ముందు ప్రిన్సిపాల్ సరోజమ్మ శ్రీ గాయత్రి విద్యాసంస్థల ముందు కరస్పాండెంట్ సుభాశ్‌రెడ్డి, ప్రభుత్వ, ప్రయివేట్ విద్యాసంస్థల ముందు కరస్పాండెంట్లు, ప్రిన్సిపాళ్ల జాతీయ పతాకాలు ఎగురవేశారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు తెలంగాణ బిక్షం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ నర్రి నర్సింహ్మా మాజీ సర్పంచ్ ఏర్పుల అంజమ్మ, నాయకులు వడ్డెపల్లి రాములు సాగర్, పాశం కృష్ణ, శికిలమెట్ల ప్రభాకార్, జక్కడియాదిరెడ్డి, చిలువేరు వేంకటేశం, చిలువేరు కృష్ణయ్య ఉప్పల శ్రీను, బల్లెం రామస్వామి, ఎడ్ల సత్తయ్య, చిలువేరు ముత్యాలు, బాకారం నాగరాజు, ఉప్పల అంజనేయులు, చిలువేరు శంకర్, ఎరోళ్ళ లింగస్వామి, చిలువేరు వెంకులు, చింతకింది శ్రీరాములు, చిలువేరు శ్రీను, సందా శ్రీకాంత్, వినుకొండ శ్రీనువాసు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని పెద్ద కందుకూరులో సీపీఐ(ఎం) గ్రామశాఖ ఆధ్వర్యంలో మాజీ సర్పంచ్ భీమగాని రాములు జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో కాల్నే స్వామి, మాజీ సర్పంచ్ భీమగాని మాధవి, విజయ డైరీ పాల కేంద్రం చైర్మన్ జోగు శ్రీనివాస్, పత్తి నరసింహ, జమ్మూ వెంకటేష్, కాల్నె వెంకటేష్, జమ్ము రాజశేఖర్, కాల్నే సిద్ధులు పాల్గొన్నారు.



యాదగిరిగుట్ట..

యాదగిరిగుట్ట: పట్టణంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. కొండపైన ఏర్పాటుచేసిన జెండాను ఈవో భాస్కరరావు ఆవిష్కరించారు. కొండ కింద మున్సిపల్ కార్యాల వద్ద జెండాను మున్సిపల్ చైర్మెన్ ఎరుకల సుదా హెమెందర్ గౌడ్ ఆవిష్కరించారు. కొత్త గుండ్ల పెళ్లి భగత్ సింగ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండాను సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు కాంగ్రెస్ కార్యాలయం వద్ద జెండాను బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి సిపిఐ కార్యాలయం వద్ద జెండాను ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లం కృష్ణ ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అజయ్ కుమార్ రెడ్డి వైస్ చైర్మన్ మెడబోయిన కాటంరాజు కౌన్సిలర్లు ముఖ్యర్ల మల్లేష్ గౌలికర్ అరుణ రాజేష్ , బబ్బురి మౌనిక కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్యసయ్యద్ బాబా కాంగ్రెస్ నాయకులు బందారపు బిక్షపతి సిపిఐ నాయకులు పెరబోయిన మహేందర్ పాకాలపాటి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాట్రగడ్డ శ్రీనివాస్‌కు జాతీయ పురస్కారం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



చౌటుప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న ఏఎస్ఐ కాట్రగడ్డ శ్రీనివాస్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నుంచి గురువారం జాతీయ పురస్కారం అందుకున్నారు. కాట్రగడ్డ శ్రీనివాస్ 2022 సంవత్సరానికి జాతీయ పోలీస్ మోడల్ కు ఎంపికైనందుకు గోల్కొండ ఫోర్ట్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదగా అవార్డు ను తీసుకోవడం సంతోషంగా ఉందని కాట్రగడ్డ శ్రీనివాస్ తెలిపారు. జాతీయ పోలీస్ మోడల్ అవార్డును 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా తీసుకోవడం గర్వకారణంగా ఉందని శ్రీనివాస అన్నారు.

ఉత్తమ ఏఈ అవార్డు

నవతెలంగాణ-అడ్డగూడూరు



భారత స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా లక్ష్మీదేవి కాల్వ గ్రామానికి చెందిన డాక్టర్ అక్కెనపల్లి పున్నయ్య కుమారి పూజకి గురువారం సూర్యాపేట జిల్లా కలెక్టర్ విద్యుత్ శాఖ జిల్లా ఉత్తమ ఏఈ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీదేవి కాల్వ గ్రామ ప్రజలు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇలాగే ముందు ముందు మంచి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

మాజీ ఎంపీటీసీ విజయకు సన్మానం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



యాదగిరిగుట్ట ఎంపీడీవో కార్యాలయం గురువారం, సెంట్రల్ గవర్నమెంట్ ట్రైని ఏఎస్ఓల బృందం ఇటీవల మల్లాపురం గ్రామంలో ఐదు రోజులపాటు పర్యటించి, క్షేత్రస్థాయిలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అధ్యయనం చేసిన, వారికి మౌలిక సదుపాయాలు కల్పించిన గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ కర్రె విజయ వీరయ్యకి సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నవీన్ కుమార్, ఎంపీవో, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లౌకిక దేశంగా ముందుకు సాగాలి



- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భారతదేశం లౌకిక దేశంగా ముందుకు సాగాలని మతోన్మాదానికి చోటులేకుండా సర్వమతాలకు నిలయంగా భారతదేశ ఉండాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యాలయంలో జెండా ఆవిష్కరణ నిర్వహించి అనంతరం వారు మాట్లాడారు. 78 ఏండ్ల స్వాతంత్ర్య దేశంలో పేదవారికి విద్యా వైద్యం ఉపాధి అందని ద్రాక్షలా మారిందన్నారు. భారతదేశంలో ఉన్న చరిత్రను వక్రీకరించే ప్రయత్నం నేటి పాలక ప్రభుత్వాలు చేస్తున్నాయని వీటిపై దేశ యువత ఎప్పటికప్పుడు అధ్యయనం చేస్తూ పాలక ప్రభుత్వాల విధానాలను తిప్పి కొట్టాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, దాసరి పాండు, పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వనం రాజు పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, సిఐటియు నాయకులు బోడ భాగ్య,గంధమల్ల మాతయ్య, బందెల ఎల్లయ్య, వల్లబుదాసు రాంబాబు పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రముఖులు



నవతెలంగాణ-ఆలేరుటౌన్

తెలంగాణ మహిళా సహకార అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి గురువారం హైదరబాద్‌లోని నాగోల్ శుభం కన్వెన్షన్‌లో జరిగిన తెలంగాణ హైకోర్ట్ అడ్వకేట్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు చెలకని వెంకట్ యాదవ్ కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నవదంపతులను ఆశీర్వదించిన తీన్మార్ మల్లన్న..

ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డితో కలిసి చలకాని వెంకట్ యాదవ్ కూతురు అనన్య వెడ్స్ చంద్ర హేమంత్ వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులను ఆశీర్వదించిన వారిలో నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి లక్ష విరాళం

నవతెలంగాణ-ఆలేరు టౌన్

మండలంలోని సాయిగూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాల అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన భయ్యా బాలమణి, ఆంజనేయులు కుమారుడు భయ్యా జ్ఞానేందర్ గురువారం ఒక లక్ష రూపాయల చెక్కును ప్రధానోపాధ్యాయులుకి గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, షూస్ పంపిణి చేసారు. పాఠశాలలో ఉన్న గ్రౌండ్‌ని శుభ్రం చేసి విద్యార్థులకు శారీరక వ్యాయామంల కోసం వాలీబాల్ కోర్ట్‌ని నిర్మించాలని కొరగా వెంటనే స్పందించి పాఠశాలలో ఉన్న గ్రౌండ్‌లో వ్యాయామ, వాలీబాల్, శటిల్ కోట్ నిర్మాంచడానికి సహకరించిన



జ్ఞానేంధర్‌ను ప్రధానోపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎజాజ్, సింగిలిల్ విండో డైరెక్ట్ సాగర్ రెడ్డి, సాయిగూడెం గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాసా రమేష్, ఉపాధ్యక్షులు గ్యార సురేష్, సెక్రెటరీ శేఖర్, మక్బూల్ , కార్యదర్శి మల్లేష్, కోశాధికారి రమేష్, కాసుల భాస్కర్, సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

'జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయం'



నవతెలంగాణ-ఆలేరుటౌన్

అక్షరాన్ని నమ్ముకొని, సత్యాన్ని వెలుగులోకి తీసుకువస్తూ పనిచేసే జర్నలిస్టుల సేవలు ప్రశంసనీయమని, మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు పొరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఎస్ఎల్‌పి సంస్థ రాష్ట్రస్థాయిలో అందించే, కళాకార్, సేవారత్న పురస్కారానికి ఇటీవల ఎంపికైన, ఆలేరు నవతెలంగాణ తెలుగు దినపత్రిక రిపోర్టర్ యేలుగల కుమారస్వామిని, హైదరాబాదు చిక్కడపల్లిలోని త్యాగరాయ గాన సభలో, మహిళా సహకార అభివృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, ప్రజాయుద్ధనౌక కవి రచయిత గాయకుడు ఏపూరి సోమన్న, ఎల్‌వి సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఉప్పల్ శ్రీనివాస్‌ల చేతుల మీదుగా ఉత్తమ జర్నలిస్ట్, సామాజిక సేవ పురస్కారాన్ని అందుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆలేరు మండల కేంద్రంలో గురువారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆర్టిఏ సభ్యులు పంతంకృష్ణతో కలిసి మున్నూరు కాపు సంఘం సభ్యులు, యువజన సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి యేలుగల అంజయ్య, మైదామ్ ఆంజనేయులు, ఎలుగల స్వామి, చిరిగే శ్రీనివాస్, ఎలుగల కృష్ణ, ఎలుగల పాపయ్య, పగడాల రాంబాబు, పత్తి రాములు, లక్కాకుల ఉప్పలయ్య, చిన్న పాపయ్య, ఎలుగల బాలయ్య, సత్తయ్య, రాము, అల్లం భూజ లింగం, శివ, మహేందర్, పాపయ్య రాము, వెంకటేష్, రమేష్, జగన్ పాల్గొన్నారు.

సత్తిరెడ్డి ఆశయాలను కొనసాగిద్దాం

- సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి



నవతెలంగాణ-వలిగొండ రూరల్

గూడూరు సత్తిరెడ్డి ఆశయాలను కొనసాగించేందుకు కృషి చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగి స్వామి అన్నారు. గురువారం గూడూరు సత్తిరెడ్డి 12వ వర్ధంతి ఏదుల్లగూడెం గ్రామంలో ఆయన స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం జరిగిన వర్ధంతి కార్యక్రమంలో వారు మాట్లాడారు. గూడూరు సత్తిరెడ్డి భూస్వామ్య కుటుంబంలో పుట్టి పెరిగినా.. నిరంతరం పేదల, వ్యవసాయ కూలీల, కార్మికుల,రైతుల సమస్యల పరిష్కారం కోసం సీపీఐ(ఎం) నాయకుడిగా పని చేశారన్నారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జెండావిష్కరణను పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీనియర్ నాయకులు చీర్క శ్రీశైలం రెడ్డి ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు ఏలే కృష్ణ, పార్టీ శాఖ కార్యదర్శి, కె నర్సింహ, నాయకులు ఉంద్రాటి పాపయ్య, గుమ్మడి యాదిరెడ్డి, నగేష్, దనుంజయ్య పాల్గొన్నారు.

ఉత్తమ అవార్డు అందుకున్న కొంపెల్లి వాసి

నవతెలంగాణ-మునుగోడు



మునుగోడు మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన సంకు హరి నల్గొండ జిల్లాలోని కనగల్ మండలంలో ఎపియం గా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరచడంతో 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ఉత్తమ ఎపియం అవార్డుకు ఎంపిక కావడంతో గురువారం జిల్లా కేంద్రంలోని ఫరెడ్ గ్రౌండ్లో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా సంకు హరి మాట్లాడుతూ అవార్డు పొందేందుకు సహకరించిన మండల, గ్రామస్థాయి సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారుు. ఉత్తమ అవార్డు పొందిన హరిని గ్రామస్తులు అభినందించారు.

జిల్లా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డుగా యుగంధర్

నవతెలంగాణ-చండూరు



జిల్లా కలెక్టరు నారాయణ రెడ్డి, ఎస్పీ శరత్ పవర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ లైబ్రేరియన్ అవార్డు చండూరు గ్రంథ పాలకులు యం యుగంధర్ గురువారం నల్గొండ పరేడ్ గ్రౌండ్లో అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో తమ విధుల పట్ల ఉత్తమ సేవలందించిన గాను ఈ అవార్డుఅందుకోవడం తృప్తిగా ఉందన్నారు.

దోపిడీ లేని సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యం

వీరారెడ్డి ఆశయాలను సాధించాలి
వర్థంతి సభలో జూలకంటి

నవతెలంగాణ-మిర్యాలగూడ



దోపిడి లేని సమాజమే కమ్యూనిస్టు పార్టీ లక్ష్యమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని రాయలపాలెంలో రాగిరెడ్డి వీరారెడ్డి 43 వర్థంతి సభ నిర్వహించారు. చిత్రపటానికి, స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూస్వామ్య కుటుంబంలో పుట్టినప్పటికీ పేద ప్రజలకు భూమి పంచాలని భూ పోరాటాలు సాగించారని గుర్తు చేశారు. నిరంతరం పేదల పక్కన పోరాటాలు సాగించాలని తెలిపారు. భూ పంపిణీ చేయాలని ఉద్యమాలు చేస్తున్న తరుణంలో కాంగ్రెస్ గుండాల చేత హత్య గావించబడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలు కృషి చేయాలన్నారు. దోపిడీ లేని సమాజం కోసం కమ్యూనిస్టు పార్టీ పనిచేస్తుందని అందరికీ సమానత్వం స్వేచ్ఛ అందినప్పుడే నిజమైన స్వాతంత్రం అని చెప్పారు. ఎప్పటికీ దేశానికి కమ్యూనిస్టులే ఉపయోగపడతారని, కమ్యూనిస్టుల వల్లనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. తాత్కాలిక ప్రయోజనాలు శాశ్వతం కాదని చెప్పారు. ప్రజా సమస్యలపై భవిష్యత్తులో బలమైన ఉద్యమాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,జగదీష్ చంద్ర, రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, పరుశురాములు, వినోద్ నాయక్, ఎండి అంజాద్, నాయకులు గాదె పద్మ, సత్యనారాయణ రావు, రాంచంద్రు, వీరాచారి, కోటిరెడ్డి, గోవర్ధనా, ఊర్మిల, కె. రమేష్, కోడి రెక్క మల్లయ్య, దేశిరం నాయక్,పాపా నాయక్, పులమ్మ సైదా నాయక్, వదూద్, శ్రీను నాయక్, కాంగ్రెస్ నాయకులు జగ్గా రెడ్డి, పొలాగని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన సీపీఐ(ఎం) నిరంతర పోరాటం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్
మునిపంపులలో పలువురు సీపీఐ(ఎం)లో చేరిక

నవతెలంగాణ-రామన్నపేట



ప్రజల పక్షాన నిరంతరం పోరాడే పార్టీ సీపీఐ(ఎం) అని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. మండలంలోని మునిపంపులలో గ్రామంలో గురువారం సీపీఐ(ఎం) పార్టీ మండల కమిటి సమావేశం నాయకులు కూరేళ్ళ నరసింహచారి అధ్యక్షతన నిర్వహించారు. సమావేశం ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన పిట్టల శ్రీనివాస్‌కు సంతాపం తెలిపి అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వాలు అవలంబించే ప్రజా వ్యతిరేక పాలనపై ప్రజలను చైతన్యం చేస్తూ నిరంతరం ఉద్యమిస్తుందన్నారు. మూసి మీరు ప్రవహించే గ్రామాలలో ఆరోగ్య సర్వే చేయాలన్నారు. ప్రభుత్వ హాస్పిటల్ లో వెంటనే డాక్టర్లను నియమించాలని కోరారు. మండలంలోని మునిపంపుల గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 12 కుటుంబాలు గురువారం ఎండి జహంగీర్ ఆధ్వర్యంలో సీపీఐ(ఎం)లో చేరారు. ఈ సందర్భంగా ఎర్ర కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో పులిపలుపుల నాగార్జున, కంభంపాటి ఉప్పలయ్య, వస్కుప్పల ఎల్లయ్య, భూడిద ఎల్లయ్య, వీరస్వామి, బండారు శేఖర్, నరేష్ తోపాటు పలు కుటుంబాలు ఉన్నాయి. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి, మాటూరి బాలరాజు, జిల్లా కమిటి సభ్యులు జల్లల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, వనం ఉపేందర్, కూరెళ్ళ నర్సింహ్మాచారి, బోయిని ఆనంద్, మామిడి వెంకట్ రెడ్డి, బల్గూరి అంజయ్య, కల్లూరి నగేష్, బావండ్లపల్లి బాలరాజు, గన్నెబోయిన విజయభాస్కర్, రషీద్, సైదులు గ్రామ శాఖ నాయకులు తొలుపునూరి శ్రీనివాస్, మేకల కృష్ణ, జితేందర్, రమేష్, ఉమాపతి, సత్యనారాయణ, నర్సింహ్మా తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో మిర్యాలగూడకు ప్రత్యేక గుర్తింపు తెస్తాం

- నేను నా మిర్యాలగూడ కార్యక్రమంతో అభివృద్ధి
- వంద అడుగుల జెండా విస్తరణలో ఎమ్మెల్యే బిఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



సమాజంలో మిర్యాలగూడకు ఒక ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చేందుకు తమ వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా స్థానిక ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్లో వేలాది మంది విద్యార్థులతో 100 అడుగుల జాతీయ పతాకాన్ని ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి జాతీయ పతాక రూపకల్పి పింగళి వెంకయ్య మనవడు పింగళి నరసింహ తో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయా పాఠశాలల విద్యార్థులు అనేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఆకట్టుకున్నారు. దేశభక్తిని చాటేలా సంస్కృతిక కార్యక్రమాలను చేపట్టారు. ఈ సందర్భంగా రైతన్న విద్యా నేతం పథకాన్ని ప్రకటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టే రైతన్న పిల్లలు చదువును మధ్యలోనే ఆపేస్తున్నారని వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం రైస్ మిల్లర్స్ ల సహకారంతో నియోజవర్గ కేంద్రంలో గురుకుల విద్యా పాఠశాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు అందులో ఆరు నుంచి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యాబోధన అందిస్తామని ఆ పాఠశాలను కళాశాలలను అప్ గ్రేడ్ చేస్తామని తెలిపారు. 2026 నాటికి ఈ పాఠశాలను ప్రారంభిస్తామని చెప్పారు. రోడ్డు ప్రమాదాలను అరికట్టేందుకు నార్కట్‌పల్లి అద్దంకి రహదారిపై మిర్యాలగూడ పట్టణ శివారులో 110 కోట్లతో నాలుగు ఫ్లైవర్లు అండర్ పాసులను మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామని చెప్పారు దామరచర్ల అడవిదేవులపల్లి మండలాల్లో ప్రతి ఎకరాకు సాగునీరు అందాలను ఉద్దేశంతో ఐదు లిఫ్టులను 49 కోట్లతో మంజూరు చేయించినట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ తిరునగర్ భార్గవ్, ఆర్డిఓ జి శ్రీనివాసరావు, డిఎస్పి రాజశేఖర్ రాజు ,మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఎ, ప్రజా ప్రతినిధులు ,అధికారులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

రోగులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ-చౌటుప్పల్



మండలంలోని పంతంగి గ్రామశాఖ సీపీఐ(ఎం) కార్యదర్శి రత్నం శ్రీకాంత్ జన్మదినం సందర్భంగా గురువారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ యూత్ ఐకాన్ కడగంచి రాజు, సీపీఐ(ఎం) నాయకులు రొడ్డ భగత్‌సింగ్, నేరెడు మహేశ్, నక్క లింగస్వామి, రొడ్డ శివకుమార్, రత్నం గాలిమ్, డీవైఎఫ్ఐ గ్రామశాఖ కార్యదర్శి సుక్క శ్రీకాంత్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు రాజ్‌పెరియర్, సిద్ధగోని శ్రీకాంత్, రొడ్డ శ్రీకాంత్, బోయ నాగేశ్, మార్గం నరేశ్ పాల్గొన్నారు.

కెనరా బ్యాంక్ విద్యా జ్యోతి పురస్కారాలు అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని కెనరా బ్యాంక్ బ్రాంచ్ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాలలోని ఎస్సీ, ఎస్టీ విద్యార్థినులకు గురువారం కెనరా విద్యా జ్యోతి పథకంలో భాగంగా ఐదు నుండి ఏడవ తరగతి చదువుతున్న నలుగురు విద్యార్థినిలకు 3వేలు, 8 నుంచి 10 చదువుతున్న నలుగురు విద్యార్థినిలకు 5వేల రూపాయల చొప్పున నగదు పురస్కారాన్ని గురువారం బ్రాంచ్ మేనేజర్ లాలూ నాయక్ సిబ్బంది అందజేస్తారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఉద్యోగులు చైతన్య, సందీప్, కిరణ్, మల్లయ్య, పాపయ్య, ఉపాధ్యాయులు తదితరులున్నారు.

కార్పొరేట్ కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకుందాం

జన జాగరణ లో నేతల పిలుపు
అర్ధరాత్రి వరకు కొనసాగిన ఆటపాట కార్యక్రమం

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



ఎందరో అమరవీరుల త్యాగంతో తెచ్చుకున్న స్వాతంత్రాన్ని కార్పొరేట్ కబంధహస్తాల నుండి దేశాన్ని కాపాడుకుందాం అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి. సలీం, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నన్నూరి వెంకటరమణారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం మహిళా కూలీల జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ పిలుపునిచ్చారు. సీఐటీయూ, రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘాల అఖిలభారత కమిటీ పిలుపుమేరకు నలగొండ పట్టణం పెద్ద బండలో బుధవారం రాత్రి జరిగిన జన జాగరణ కార్యక్రమంలో భాగంగా విగ్నేశ్వర కోలాట బృందం చే కోలాట నుత్య ప్రదర్శన, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కురుమయ్య చే మెజీషియన్, ప్రజానాట్య మండలి కళాకారులతో ఆటపాట కార్యక్రమం అర్ధరాత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బిజెపి మోడీ ప్రభుత్వ విధానాల వలన అమరవీరుల త్యాగబలంతో వచిన్న స్వాతంత్రన్నీ కార్పొరేట్ల కబంధహస్తాల్లో బందీ అయిపోతుందని దానిని రక్షించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని అన్నారు. రైతాంగానికి కనీసం మద్దతుల చట్టం చేయాలని స్వామినాథన్ కమిషన్ సిఫారసుల అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, కనీస వేతనం 26,000, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ జిల్లా సహాయ కార్యదర్శి భూతం అరుణ, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గాదె నరసింహ, సిఐటియు, రైతు, వ్యవసాయ కార్మికసంఘాలు, ఇతర ప్రజాసంఘాల నాయకులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, మన్నెం భిక్షం,బొల్లు రవీందర్, పాక లింగయ్య, మన్నే శంకర్, కొత్త అశోక్, తెలకపల్లి శ్రీను, కుంభం లక్ష్మమ్మ, పాక మల్లయ్య, బోయపల్లి చంద్రమ్మ, లింగమ్మ, వడ్డే ధనమ్మ, గుండె కవిత, లింగయ్య, సంజీవ, పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థికి ప్రశంసా పత్రం అందజేత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



ఈనెల 14వ తేదీన మిషన్ పరివర్తన కార్యక్రమంలో భాగంగా మాదకద్రవ్యాల నిర్మూలన పై నల్లగొండ జిల్లాలో వివిధ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల చేత నిర్వహించిన ఉపన్యాస పోటీలలో కొండమల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందినటువంటి పదవ తరగతి విద్యార్థిని బొడ్డుపల్లి స్పందన ప్రతిభ కనబరిచి జిల్లా ప్రథమ బహుమతి పొందింది. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ సి. నారాయణ రెడ్డి, జిల్లా ఎస్పీ శరత్ జిత్ పవర్, ఎమ్మెల్సీ నర్సిరెడ్డి చేతుల మీదుగా బొడ్డుపల్లి స్పందనకు జిల్లా ప్రథమ బహుమతి ప్రశంసా పత్రాన్ని అందజేసి విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, కొండమల్లేపల్లి మాజీ ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, కొండమల్లేపల్లి మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ ధనుంజయ గౌడ్, ఎస్సై రామ్మూర్తి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. నాగేశ్వరరావు, పాఠశాల గైడ్ ఉపాధ్యాయులు కొలిశెట్టి శ్రీధర్, కట్టబోయిన శ్రీనివాస్, నల్ల నరసింహ, ఉపాధ్యాయులు యాదయ్య, అంజయ్య, నజురుద్దీన్, జనార్దన్ రెడ్డి, జాన్, సైదులు, బాలాజీ, సైదా, వెంకటయ్య, ఆంజనేయులు, అశోక్ రెడ్డి, తదితరు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన లబ్దిదారులు గుంటోజు ఆచారి, పజ్జూరి స్వప్న, పినికేసి అంజిరెడ్డికి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి వెల్లంకి మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్రెడ్డి గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఐయిటిపాముల పెద్దులు, సీనియర్ నాయకులు తాళ్లపల్లి సత్తిరెడ్డి, తాజా మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి తాటిపాముల శేఖర్ గౌడ్, మిర్యాల నరేష్, బుర్ర వెంకటేశం, కరకంటి నరేష్, భాస్కర్, గంజి నరసింహ, చక్రపాణి, భాస్కర్ రెడ్డి, ఎడ్ల సురేందర్ రెడ్డి, రవి పాల్గొన్నారు.

స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలి

నెమ్మాది వెంకటేశ్వర్లు,సీఐటీయూ జిల్లా కార్యదర్శి

నవతెలంగాణ-సూర్యాపేట



స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తితో కార్మికులు ఐక్య పోరాటాలు చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపు నిచ్చారు. 78వ స్వాతంత్ర్య పోరాట ఉత్సవాల సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో గురువారం స్థానిక పూల సెంటర్‌లో పెయింటర్స్ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన జెండావిష్కరణ చేసిన అనంతరం మాట్లాడారు. పోరాడి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలు అందరికీ అందడం లేదని, పరాయి పాలనకు వ్యతిరేకంగా దేశం లో రైల్వే కార్మికులు మొట్ట మొదటి సారిగా బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా పెద్ద ఎత్తున సమ్మెలు చేశారని పేర్కొన్నారు. జౌల్ మిల్లు కార్మికులు , వస్త్ర పరిశ్రమ కార్మికులు పోరాటాలు చేసి కనీస వేతనాలు చట్టరూపంలో సాధించుకున్నారని తెలిపారు. అనేక చట్టాలు పరాయి పాలనలో సాధించుకుంటే నేడు బీజేపీ ప్రభుత్వం అధికారములోకి వచ్చిన తర్వాత 44 కార్మిక చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్ లను తెచ్చి కార్మికులకు వ్యతిరేకమైన విధానాలు అమలు చేస్తున్నారని ఆయన అవేదన వ్యక్తం చేశారు. ప్రజల మధ్య మత, కుల,ఘర్షణలు పెట్టి దేశాన్ని బీజేపీ పాలిస్తుందని ఆయన విమర్శించారు. దేశం లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ కార్మికులను తెచ్చి కార్మికుల శ్రమ దోసుకుంటున్నారని నెమ్మాది తెలిపారు.రానున్న కాలం లో దేశం లో విభజన మత రాజకీయాలకు పాల్పడుతున్న మతతత్వ బీజేపీ నీ దూరంగా పెట్టాలని, దేశ సమైక్యత సమగ్రత కొరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం, భారత రాజ్యాంగాన్ని కాపాడు కోవడం కోసం కార్మిక కర్షక ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెయింటర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు పేరాల వెంకన్న, మొండి కత్తి వెంకన్న, మార్క్, రఫీ, మస్తాన్, క్రిష్ణ, వీరా స్వామి ధానేల్, వెంకన్న, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్



మండలంలోని మైలార్‌గూడెంలో ఇటీవల మరణించిన కాదూరి మల్లేష్ కుటుంబాన్ని గురువారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట మండల పార్టీ అధ్యక్షులు కర్రె వెంకటయ్య, మైలార్ గూడెం మాజీ ఉప సర్పంచ్ కొండల్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రాగిరెడ్డి వీరారెడ్డి 43వ వర్ధంతి



నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండల కేంద్రంలో కామ్రేడ్ రాగిరెడ్డి వీరారెడ్డి 43వ వర్ధంతిని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష ,కార్యదర్శి లు నల్లబెల్లి జగదీశ్ ,కోరే రమేష్ మాట్లాడుతూ అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన భగత్ సింగ్ వారసత్వాన్ని పునికిపుచ్చుకొని మిర్యాలగూడ నియోజకవర్గంలో గత ప్రభుత్వల గుండాల అరాచకాన్ని ఎదురోడ్డు పేద ప్రజల పక్షాన నిలబడి నిత్యం వాళ్ళ సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేసిన వ్యక్తి కామ్రేడ్ రాజిరెడ్డి వీరారెడ్డి అని కొనియాడారు.విద్యార్థి ఉద్యమం ఎస్ఎఫ్ఐ లో చురుకైన పాత్ర పోషిస్తూ విద్యారంగ సమస్యల పట్ల ,విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం పోరాటం సాగిస్తూ ఉండేవాడిని అన్నారు.పేద రైతులకు భూమి పంచిన ఘనత ఆయనకి దక్కిందన్నారు .1981 ఆగస్టు 15 తారీకు నాడు జండా వందనం జరుపుకొని రాయినిపాలెం గ్రామంలో పేదలకు భూములు పంచే కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్తున్న రాగిరెడ్డి వీరారెడ్డిని గుండాలు మాటుగాసి గొడవలతో కత్తులతో నరికి చంపారు.వీరన్న ను వాళ్లు చంపొచ్చు గాని వీరన్న ఆశయాలను చంపలేరు అన్నారు. ఆయన ఆశయ సాధనలో నల్లగొండ జిల్లా యువత ముందుకు నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివ, ధనుష్, నవీన్ ,సాయి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎన్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని పుట్టపాక హైస్కూల్‌లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విజేతలకు మర్రి నర్సిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ సహకారంతో ట్రస్ట్ చైర్మన్ మర్రి వసంత బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు హన్మంతు, మాజీ సర్పంచ్ సామల భాస్కర్, ఉపసర్పంచ్‌లు దొంతగానీ పెద్దులు, వర్కాల చంద్రశేఖర్, ట్రస్ట్ కోశాధికారి మర్రి మనోహర్‌రెడ్డి, గ్రామ పెద్దలు గజం సత్యనారాయణ, కనరా బ్యాంక్ మేనేజర్ వీరబాబు, అంజయ్య, మల్లారెడ్డి, నర్సిహ్మా, నాగరాజు, శివ శంకరాచారీ పాల్గొన్నారు.

తెలంగాణ ఆకాంక్షల అనుకూలంగా కాంగ్రెస్ పాలన

ఎమ్మెల్యే బాలునాయక్

నవతెలంగాణ-దేవరకొండ

తెలంగాణ ప్రజల ఆకాంక్షల కనుగుణంగా కాంగ్రెస్ పాలన కొనసాగుతుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. అనంతరం తహసీల్దార్ , ఆర్డీవో కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలో కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ ఆకాంక్షలైన నీళ్ళు,నిధులు నియమకాల పునాదులపై పోరాడి సాధించుకున్న తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందన్నారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ శ్రీరాములు, పోలీస్ స్టేషన్లో డిఎస్పి గిరిబాబు, సీఐ నరసింహ ,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంతోష్ కిరణ్ ,మున్సిపాలిటీలో కమిషనర్ భాస్కర్ రెడ్డి, చైర్మెన్ ఆలంపల్లి నరసింహ, వైస్ చైర్మెన్ రహత్ అలీ, ఎంపీడీవో కార్యాలయంలో నీలిమ. సిపిఐ ఎం కార్యాలయంలో నల్ల వెంకటయ్య, సిపిఐ కార్యాలయంలో సుదర్శన్ రెడ్డి ,కేశవరెడ్డి ,ఎం కె ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపాల్ రమావత్ రవి ,ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో మల్లయ్య, దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ లో అధ్యక్షులు ఎన్ వి టి, కృష్ణ కిషోర్ ,వీడిఎస్ లో కోఆర్డినేటర్ భాష నాయక్, ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల సంఘం లో అధ్యక్షులు టి. నరసింహ ,కార్యదర్శి అంకం చంద్రమౌళి జెండా ఎగురవేశారు.

అత్యుతమ ప్రతిభ చూపెట్టిన అధికారులకు ప్రశంశాపత్రాలు ప్రదానం

జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్
ఛాయ చిత్ర ప్రదర్శన స్టాల్ ని ప్రారంభించిన
జిల్లా ఎస్.పి.సన్ ప్రీతి సింగ్

నవతెలంగాణ-సూర్యాపేట



జిల్లాలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేర్చటంలో అలాగే అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయటం లో అత్యుత్తమ ప్రతిభ చూపెట్టిన అధికారులకు జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్ పితో కలిసి ప్రశంస పత్రాలు అందజేశారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం స్థానిక పోలీస్ పరియడ్ గ్రౌండ్‌లో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. అనంతరం పౌర సంబంధాల శాఖవారిచే ఏర్పాటు చేసిన ఛాయా చిత్ర ప్రదర్శన స్టాల్ ని జిల్లా కలెక్టర్ తో కలిసి జిల్లా ఎస్ పి సన్ ప్రీతి సింగ్ ప్రారంభించారు. జిల్లాలో వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై ఏర్పాటు చేసిన ఛాయ చిత్ర ప్రదర్శనను వీక్షించారు. టి.ఎస్.ఎస్.పి.డి.సి.యల్, వ్యవసాయ శాఖ, ఉద్యానవనం శాఖ, సివిల్ సప్లై, ఎస్ సి వెల్ఫేర్, ఐ సి డి ఎస్ ,ట్రైబల్ వెల్ఫేర్, మిషన్ భగీరద, మెప్మా ఇన్నోవేటివ్, షీ టీమ్స్ వారిచే ఒక స్టాల్, డి ఆర్ డి ఏ వారిచే రెండు స్టాల్స్, విద్య శాఖ వారిచే 2 స్టాల్స్,వైద్య శాఖ వారిచే 2 స్టాల్స్,పశు సంవర్ధన శాఖ వారిచే 3 స్టాల్స్ ఏర్పాటు చేసిన అన్ని స్టాల్స్ జిల్లా కలెక్టర్, ఎస్ పి విక్షించారు.వ్యవసాయ శాఖ వారిచే మందులను పిచికారీ చేసే డ్రోన్ ని గాలిలో ప్రయోగించి జిల్లా కలెక్టర్ ఆపరేట్ చేసి డ్రోన్ ని పరిశీలించారు.ఈ కార్యక్రమం లో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, అదనపు ఎస్ పి నాగేశ్వరావు,జడ్పీ సి ఈ ఓ అప్పారావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

రామడుగు ప్రాథమిక పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహూకరణ

నవతెలంగాణ-హాలియా



అనుముల మండల కేంద్రంలోని రామడుగు ప్రాథమిక పాఠశాలకు విద్యార్థులకు మంచినీటి అవసరం తీరుస్తూ గ్రామానికి చెందిన అగ్రికల్చర్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ దేవానాయక్ 15000 విలువచేసే వాటర్ ప్యూరిఫైయర్‌ను బహూకరించారు. పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఇటీవల నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. బహుమతులను గ్రామానికి చెందిన మండడి సుధాకర్ రెడ్డి దాతృత్వం వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు ప్రసాద్, జీవిత, పంచాయతీ సెక్రెటరీ గిరి, మాజీ సర్పంచ్ వెంకట్ రమణారెడ్డి, పోస్ట్ ఆఫీసర్ మంచికంటి శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్ అరుణ , వార్డ్ మెంబర్ సైదులు, రాజు పాల్, గ్రామస్తులు యాదయ్య,లక్ష్మయ్య, సోమయ్య, పాఠశాల సిబ్బంది సాయమ్మ సైదమ్మ, పంచాయతీ సిబ్బంది రాంబాబు, కోటయ్య ,మల్లయ్య, పాల్గొన్నారు.

ఉత్తమ అధికారికి ప్రశంసా పత్రం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



జిల్లా మహిళాభివృద్ధి, శిశు, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ పరిధిలోని శిశు గృహ జిల్లా మేనేజర్ టి. దుర్గా భవానికి ఉత్తమ అధికారినిగా ప్రశంస పత్రం అందింది. నల్లగొండ జిల్లా కేంద్రంలోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ సి నారాయణరెడ్డి, ఎస్పి శరత్ చంద్ర పవర్,అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ఐసిడిఎస్ పిడి సక్కుబాయి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ప్రశంసా పత్రం అందుకున్న గాంధీజీ విద్యార్థిని

నవతెలంగాణ-చండూరు



భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వ పోలీస్ శాఖ మాదకద్రవ్యాల నిర్మూలన లక్ష్యంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ఉపన్యాస పోటీ కార్యక్రమంలో నల్గొండ జిల్లా స్థాయి మూడవ బహుమతిని సాధించిన గాంధీజీ విద్యాసంస్థల పదవ తరగతి విద్యార్థిని ఎస్. హన్సిక నల్గొండ జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి మరియు ఎస్పీ శరత్ చంద్ర పహార్ చేతుల మీదుగా ప్రశంసా పత్రంను నల్గొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ నందు అందు కున్నదని గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి హన్సికను గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్ సత్య నారాయణమూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య ఉపాధ్యాయులు, విద్యార్థులు హన్సిక అభినందించారు.

ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ పట్టణంలో ముత్యాలమ్మ బోనాల పండుగ అంగరంగ వైభవంగా నిర్వహించారు. మహిళలు తమ బోనాలతో అమ్మవారికి నైవేద్యం ప్రసాదించారు. స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఇంచార్జి చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

తల సేమియా పిల్లల రక్తదాన శిబిరం

నవతెలంగాణ-నకిరేకల్

నవ్య చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పట్టణంలోని ఐశ్వర్య సాయి మందిర సమీపంలో తలసేమియా పిల్లల రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని సీనియర్ న్యాయవాది సూదిని శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. రక్తదానం పట్ల ప్రజలను చైతన్యపరచాల్సిన బాధ్యత యువతపై ఉందన్నారు. యువత రక్తదానం చేయడానికి ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు పులిగిల్ల అభిరాం, పులిగిల్ల సురేష్, విరాట్, అబ్బగోని రాజేష్, టేకుల సందీప్, పులిగిల్ల నరేందర్ పాల్గొన్నారు.

జాతీయ జెండాకు అవమానం

- జెండాను తలకిందులుగా ఎగరేసిన జిల్లా కలెక్టర్



నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జాతీయ జెండాకు అవమానం జరిగింది.గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కలెక్టర్ ఏకంగా జెండాను తలకిందులుగా ఎగరేశారు. కలెక్టరేట్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర ్య దినోత్సవ వేడుకలను ఏర్పాటు చేయగా జాతీయ జెండా పైకి వెళ్లాక జెండా ముడి విప్పగానే తలకిందులుగా ఎగరడాన్ని గమనించిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ వెంటనే జెండాను కిందకు దింపగా సిబ్బంది వెంటనే సరిచేసి మరోసారి ఎగరవేశారు.

వెలిమినేడులో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చిట్యాల



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో గురువారం హైస్కూల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో అంతటి పారిజాత నరసింహ గౌడ్ పాల్గొన్నారు. వారి అమ్మ నాన్న అయినా అంతటి సత్తమ్మ అచ్చుయ్య ల జ్ఞాపకార్థంగా శాశ్వత దాతగా క్రీడల్లో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధాన మహోత్సవము చేశారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నరసింహ రెడ్డి, చైర్మన్ మంకాల అశ్విని ,నాతి కిరణ్ కుమార్, గోలి మల్లేష్ ,అంశాల శ్రవణ్ కుమార్, గోలి నరేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో..

అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలి

- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో కలెక్టర్ నారాయణ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో జిల్లా అధికారులు మరింత బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం ఆయన కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అంతకుముందు జిల్లా పరిషత్తు కార్యాలయంలో జిల్లా పరిషత్ ప్రత్యేక అధికారిగా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పరిపాలనను సక్రమంగా సాగించే బాధ్యత జిల్లా అధికారులపై ఉందని, ఒక జిల్లా అధికారిగా బాధ్యతలను ఇంకా క్రమశిక్షణతో పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో జిల్లా అధికారులందరూ ముఖ్య పాత్ర పోషించాలని కోరారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను పంపిణీ చేశారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, డిఆర్ఓ డి. రాజ్యలక్ష్మి, కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, పలువురు జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.

మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసబ్ అహ్మద్, కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలోని నీలగిరి జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.కళాశాల ప్రిన్సిపాల్ మారం నాగేందర్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, ఆధ్యాపకులు, పాల్గొన్నారు.

ఎఫ్‌సీఐ డివిజనల్ కార్యాలయం లో...

ఎఫ్సీఐ నల్లగొండ డివిజనల్ కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. నల్గొండ డివిజనల్ మేనేజర్ సుశీల్ కుమార్ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏజీఎం రతిష్ చంద్రన్, సీనియర్ అధికారులు రఘుపతి, ప్రసాద్, రాజశేఖర్, పట్నాయక్,కుసుమ, శంకర్, విశ్రాంత ఉద్యోగులు గాంధీ, ఉద్యోగులు దిలీప్, ఉమకాంత్, గోపయ్య, స్పందన, సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ రీజినల్ కార్యాలయంలో..

78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా టీజీ ఎస్ఆర్టిసి రీజినల్ కార్యాలయంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రీజినల్ మేనేజర్ ఎం. రాజశేఖర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్లు మాధవి, శివశంకర్,



నల్లగొండ కలెక్టరేట్

ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్గొండ బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. జిల్లా పార్టీ అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.అనంతరం పదవి విరమణ చేసిన జెడ్పీ మాజీ చైర్మెన్ బండా నరేందర్‌రెడ్డి, మిర్యాలగూడ జడ్పిటీసి తిప్పన విజయ సింహా రెడ్డి నల్గొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ, జెడ్పిటీసి లకు ఎంపీపీలకు, నల్గొండ నియోజకవర్గ ఎంపీటీసీలను జ్ఞాపికలు శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు ఎంసీ కోటి రెడ్డి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి, చిరుమర్తి లింగయ్య పార్టీ రాష్ట్ర నాయకులు చకిలం అనిల్ కుమార్, రాష్ట్ర పార్టీ కార్యదర్శి నిరంజన్ వలి,రాష్ట్ర కార్పోరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్ట మల్లికార్జున్ రెడ్డి,నల్గొండ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్లు చీర పంకజ్ యాదవ్,బొర్ర సుధాకర్, మాజీ ఆర్ ఓ మాలే శరణ్య రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సీనియర్ నాయకులు బక్క పిచ్చయ్య సింగం రామ్మోహన్, జిల్లాలోని మాజీ ఎంపీపీలు కనగల్ కరీం పాషా, నార్కట్‌పల్లి సూది రెడ్డి నరేందర్ రెడ్డి, కన్నెబోయిన జ్యోతి బలరాం నిడమనూర్ బొల్లం జయమ్మ, అడవిదేవులపల్లి ధనావత్ బాలాజీ నాయక్.. మాజీ జెడ్పిటీసిలు.. దామరచర్ల ఆంగోతు లలిత, అడవిదేవులపల్లి సేవియా కుర్ర, కట్టంగూర్ తరాల బాలరాములు, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మోసిన్ ఖాన్.. పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ, తిప్పర్తి,మండల పార్టీ అధ్యక్షులు.. అయితగోని యాదయ్య దేప వెంకట్ రెడ్డి,పల్ రెడ్డి రవీందర్ రెడ్డి.. కో ఆప్షన్ సభ్యులు కొండూరు సత్యనారాయణ, జమాల్ ఖాద్రి పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో...

జిల్లా బిజెపి కార్యాలయంలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి క్యాంప్ కార్యాలయంలో...

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా కేంద్రంలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

డిండి : భారత 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను డిండి మండలంలో గురువారం ఘనంగా జరుపుకొన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, పాఠశాలల విద్యార్థులు ఉదయం 6 గంటల నుండి గ్రామ వీధులలో వివిధ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణతో ప్రభాతభేరి నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ జెండాను ఎగురవేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఎ.ఆంజనేయులు, మండల ప్రజాపరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీఓ డానియల్, సిపిఐ కార్యాలయం వద్ద సిపిఐ జిల్లా కార్యావర్గ సభ్యులు బొడ్డుపల్లి వెంకటరమణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్సై బి.రాజు, అంబేద్కర్ యూత్ వద్ద బొల్లె శైలేష్, గ్రామపంచాయితి వద్ద కార్యదర్శి జి.జంగయ్య, ఐటిఐ వద్ద ప్రిన్సిపాల్ వి.రాధాకృష్ణ, ఆర్‌పిఆర్‌పి కళాశాల వద్ద ప్రిన్సిపాల్ వై.శిరాష, జూనియర్ కళాశాల వద్ద ప్రిన్సిపాల్ టి.గోపాల్‌రెడ్డి, ఆరోగ్యకేంద్రం వద్ద డా॥ ఎస్. శైలీ, మోడల్‌స్కూల్ వద్ద ప్రిన్సిపాల్ ఆర్. కరుణాకర్‌రెడ్డి, హైస్కూల్ వద్ద ప్రధానోపాధ్యాయులు పాపిరెడ్డి, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు జి.రామారావు జాతీయ పథాకములను ఎగురవేశారు. అనంతరం స్థానిక చైతన్య యూత్ వారి ఆద్వర్యంలో స్లో, స్పీడ్ సైకిల్, ఆటల పోటీలు నిర్వహించారు.

తిరుమలగిరి సాగర్ : మండలకేంద్రంలో గురువారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ కార్యాలయంలో ఇన్చార్జి తహశీల్దార్ అనిల్ కుమార్, ఎంపీడీవో కార్యాలయంలోఇన్చార్జ్ ఎంపీడిఓ భిక్షం రాజు ,పోలీసు స్టేషన్లో ఎస్ఐ బి. శ్రీను నాయక్, పశువైద్యశాలలో డాక్టర్ కేశవ్అజ్మీర, సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద మాజీ మండల రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ శాగం రాఘవరెడ్డి ,గ్రామ పంచాయతీ వద్ద కార్యదర్శి శ్రీనివాస్, గాంధీ విగ్రహం వద్ద శివకుమార్, కస్తూర్బాగాంధి బాలికల విద్యాలయం లో ఎస్ ఓ కవిత , జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ బిసి హాస్టల్ లో వార్డెన్ రవికుమార్, ఎస్టీ హాస్టల్ లో వార్డెన్ శ్రీనివాస్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆంగోత్ భగవాన్ నాయక్ , నాయబ్ తాహశీల్దార్ నాగమణి మాజీ ఎంపిటిసి రామ నర్సమ్మ, మాజీ మండలకోఆప్షన్ సభ్యుడు ఎస్ కె రహీం , మాజీ ఎంపిపి చవ్వ బ్రహ్మానందం రెడ్డి , మెరావత్ ముని నాయక్, కొర్ర శంకర్ నాయక్ ,.ఆయా కార్యాలయాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని పలు ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాల్లో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బక్క శ్రీనివాసులు,పోలీస్ స్టేషన్లో ఎస్సై కే.రంగారెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మున్నయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,కార్యాలయ సిబ్బంది, పలు పార్టీల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పెద్దవూర

పెద్దవూర : మండల కేంద్రం లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు కార్యాలయాలల్లో గురువారం 78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పావని, మండల ప్రజాపరిషత్ కార్యాలయం లో ఎంపీడిఓ ఉమాదేవి,మహిళా సమాఖ్య కార్యాలయం లో ఏపీఎం లలిత,ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ నగేష్, పెద్దవూర పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి విజయకుమార్, పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మెన్ గుంటుక వెంకట్ రెడ్డి, స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏస్సై వీరబాబు జాతీయ జెండాను ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో జెడ్పి మాజీ వైస్ చైర్మెన్ కర్నాటి లింగారెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మెన్ కంచర్ల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు పబ్బు యాదగిరి, మాజీ ఎంపీటీసీ పులి మాల కృష్ణా రావు, ప్రధానోపాధ్యాయులు తరి రాము ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఐరిస్ పాఠశాలలో స్వాతంత్ర్య దినోత్సవం

నవతెలంగాణ-బొమ్మలరామారం



మండలంలోని యావపూర్‌లోగల ఐరిస్ పాఠశాలలో గురువారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులచే ప్రదర్శించబడిన పరేడ్ కార్యక్రమంలో గౌరవ వందనం స్వీకరించారు. పిరమిడ్ మార్షల్ ఆర్ట్స్ విన్యాసాలు కార్యక్రమానికి ప్రత్యక్ష ఆకర్షణంగా నిలిచాయి. విద్యార్థులు దేశభక్తి నృత్య ప్రదర్శన చేశారు. ఇటీవలే నిర్వహించిన వివిధ ఆటల పోటీలో విజేతలకు డైరెక్టర్ ఆర్ పి సేత్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రుద్ర లక్ష్మి, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

వైభవంగా పవిత్రోత్సవాలు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

శ్రీ యాదాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి దేవస్థానంలో మహా వైభవముగా ప్రారంభమైన వార్షిక పవిత్రోత్సవములలో భాగంగా గురువారం ఉదయం స్వామివారికి నవకలశ స్నాపనం చేపట్టారు. యజ్ఞశాలలో ద్వార తోరణ పూజ, కుంభారాధన, చక్రబ్జమండలారాధన నిర్వహించి ప్రత్యేక హోమములు జరిపారు. నిత్య లఘు పూర్ణాహుతి జరిగాక గర్భాలయములో మూల స్వామి వారికందరికి లఘు పవిత్ర ధారణ నిర్వహించారు. అనంతరం మహా నివేదన తీర్థ ప్రసాద వితరణ అచేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు అర్చకులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

నవ తెలంగాణ-చింతలపాలెం

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన మండల పరిధిలోని పాత వెల్లటూరు తాళ్ళరేవు దగ్గర చోటుచేసుకుంది. ఎస్సై సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. గుర్తు తెలియని వ్యక్తి శవం సుమారు 35 నుండి 40 సంవత్సరాల మధ్య వయస్సు గల మగ మనిషి నీళ్ళలో చనిపోయి ఉన్నాడని, ఇట్టి ఘటన జరిగి సుమారు 3 నుండి 5 రోజులు అయి ఉండవచ్చని తెలిపినారు. సదరు వ్యక్తి ఎరుపు రంగు చొక్క ధరించి ఉన్నారని, మృతదేహాన్ని పరిశీలించి చుట్టుపక్కల గ్రామాల్లో ప్రాథమిక విచారణ జరపగా స్థానికులు మతిస్థిమితం లేని వ్యక్తిగా తెలియజేశారని తెలిపారు. అనంతరం మృతదేహానికి పంచనామా నిర్వహించి హుజూర్నగర్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించినట్టు తెలిపారు. ఎవరైనా ఈ మృతదేహాన్ని గుర్తుపట్టినట్లయితే స్థానిక పోలీస్ స్టేషన్ నంబర్ 8712686047కు సమాచారం ఇవ్వాలన్నారు.

నకిరేకల్ మున్సిపల్ ఇన్‌చార్జి చైర్మెన్‌గా ఉమారాణి బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఇన్చార్జి మున్సిపల్ చైర్మన్‌గా మురారిశెట్టి ఉమారాణి గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎమ్మెల్యే వీరేశం బాధ్యతలు స్వీకరించిన ఉమారానికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బాలయ్య, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

రైతువేదిక వద్ద ఎగరని జాతీయ జెండా

నవతెలంగాణ-చండూరు

మండలంలోని పుల్లెంల గ్రామంలో రైతు వేదిక వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపలేదు.రైతు వేదిక వద్ద ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన వేదిక జాతీయ జెండాను ఆ గ్రామ ప్రత్యేకాధికారి మరిచారు. గ్రామస్తులు చూసి అక్కడ జెండా ఆవిష్కరించలేదుగా అంటూ , అధికారులకు సమయం లేకుండా పోయిందా , ఇదేం అధికారుల పనితీరు అంటూ చర్చించుకున్నారు.

బెస్ట్ ఇన్నోవేటర్ అవార్డుకు ఎంపికైన అజయ్ కుమార్ రెడ్డి

నవతెలంగాన-చిట్యాల

చిట్యాల మండలం తాళ్లవెల్లంల గ్రామానికి చెందిన ఆదర్శ రైతు పజ్జురు అజయ్ కుమార్ రెడ్డి స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా బెస్ట్ ఇన్నోవేటర్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన చేపల పెంపకంలో విభాగంలో ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నల్లగొండలో గురువారం జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఆయనకు బెస్ట్ ఇన్నోవేటర్ అవార్డును జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి అందజేశారు. అజయ్ కుమార్ రెడ్డికి బెస్ట్ ఇన్నోవేటర్ అవార్డు రావడం పట్ల తాళ్లవెల్లంల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

రాచమల్ల రామచంద్రం చిత్రపటానికి నివాళులు

నవ తెలంగాణ- నార్కట్ పల్లి



చిట్యాల మండలం వట్టిమర్తి గ్రామం మాజీ సర్పంచ్ రాచమల్ల రామచంద్రం చిత్రపటానికి నార్కట్ పల్లి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్లో సిపిఐఎం మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి పెద్దులు చింతపల్లి బయన్న,కొప్పు శ్రవణ్,దండు రవి,ఆమనగంటి ఐలయ్య, పంగ బిక్షం, కల్లూరి కంతం, నన్నేసాబ్ యాదగిరి రెడ్డి సోమనబొయిన,సైదులు కృష్ణారెడ్డి, భగవంత రెడ్డి దండు నాగరాజు దండు శంకర్, శంకరయ్య దామర వేణు అశోక్ మంద మారయ్య, రఘు, కృష్ణ, బ్రహ్మాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధం

నవతెలంగాణ-పెన్ పహాడ్

మండల పరిధిలోని చిదేళ్ల గ్రామంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గొట్టిపర్తి లక్ష్మీనరసయ్య 300 గడ్డి కట్టలు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని కాలుతుండడంతో గ్రామ ప్రజలు ఫైర్ స్టేషన్‌కు ఫోన్ చేయగా ఫైర్ స్టేషన్ సిబ్బంది మంటలను అదుపు చేశారు. నిప్పు అంటుకున్న గడ్డివాము ప్రక్కన భారీగా గడ్డివాములు ఉండడంతో ఫైర్ స్టేషన్ చాకచక్యంగా మంటలు ఆర్పడంతో పెను ప్రమాదం తప్పిందని గ్రామ ప్రజలు తెలిపారు.

కొత్తపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు మైక్ బహూకరణ

నవతెలంగాణ-హాలియా



మండల కేంద్రంలోని కొత్తపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలకి కొత్తపల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు సోమయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారులు నాగయ్య, సైదులు చంద్రయ్య లు 7000 విలువగల ఆమ్లిఫైర్ ను పాఠశాలకు బహుకరించడం జరిగింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పాఠశాలలో నిర్వహించిన వేడుకలు అంబరాన్ని అంటినాయి. చిన్నారులు తమ నృత్యాలతో ఆటపాటలతో మహనీయుల వేషధారణలతో అలరించారు. కార్యక్రమానికి హాజరైన దాత ఎర్రమల్ల సైదులు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కోసం తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఆయన తెలియజేశారు. పాఠశాలకు ఉచితంగా స్వచ్ఛమైన తాగునీటిని అదే గ్రామనికి చెందిన నరేష్ అందిస్తున్నారు దాతలను గ్రామ పెద్దలు అభినందించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ గౌతమి, నీరు చెన్నకేశవులు ప్రధానోపాధ్యాయులు దాస వెంకన్న, పుర ప్రముఖులు బ్రహ్మారెడ్డి, చింతల వెంకటేశ్వర్లు , ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల, ఉపాధ్యాయులు మాధవి, దివ్యలక్ష్మి, సరిత , విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామంలోని యువకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందాలి

- దేశ సైనికుడి పిల్లలతో జెండా ఆవిష్కరింపజేసిన దిండుగల్ల శివప్రసాద్

నవతెలంగాణ-సూర్యాపేట

ఎంతోమంది మహానుభావుల త్యాగఫలం భారతదేశానికి స్వాతంత్రమని స్వాతంత్ర ఫలాలు దేశంలోని ప్రతి ఒక్కరికి అందించాలని సీతారాంపురం బజార్ యువ నాయకుడు మీ దిండుగల్ల శివప్రసాద్ అన్నారు. 78వ స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గురువారం స్థానిక 7వ వార్డు సీతారాంపురం బజార్ లో పిడమర్తి కళ్యాణ్ ఆధ్వర్యంలో దేశ సరిహద్దులో విధి నిర్వహణలో ఉన్న సైనికుడు షేక్ హమీద్ పిల్లలు హబ్బు, అప్స చేతుల మీదుగా జాతీయ జెండాను ఆవిష్కరింపజేసి మాట్లాడారు. ఎంతోమంది మహానుభావులు ఎంతో కాలం కష్టపడి పోరాటాలు చేసి ప్రాణ త్యాగంతో భారతదేశానికి స్వాతంత్రం తీసుకోవచ్చారని గుర్తు చేశారు. అంతకు ముందు చిల్డ్రన్ స్కూల్ పాఠశాల విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్రిసెంట్ గ్రామర్ స్కూల్ ప్రిన్సిపాల్ రామసాని రాజు, బంధా కిరణ్, పిడమర్తి మహేష్, బండ్ల రవి, బండారు మధు, పూసల ఉపేందర్, పగిళ్ల విజయ్, మేడి గోపి, తిపర్తి వీరాచారి, రాజు డాక్టర్, గుండు శ్రీను, దిండు గళ్ళ రాజు, డి రాములు, పవన్, రణధీర్ సింగ్, చిన్ని, గణేష్, జావీద్ పాషా, శేఖర్, అజయ్, మహేష్‌రెడ్డి, మల్లేష్, ప్రశాంత్, ఆనంద్, ఉదయ్, శంకర్, గౌస్, పాల్గొన్నారు.

పాఠశాలను పచ్చని వనంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా

- కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి

నవతెలంగాణ-మునుగోడు



కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో కూడా విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ జిల్లా నాయకులు వేమిరెడ్డి జితేందర్ రెడ్డి ఎనలేని కృషి చేస్తున్నారు. గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని చల్మెడ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు తన సొంత డబ్బులతో విద్యార్థులకు అవసరమైన డెస్క్ బెంచీలతో పాటు అంగన్వాడి చిన్నారులకు అవసరమైన ఆట వస్తువులు అందజేశారు.పాఠశాల ఆవరణాన్ని పచ్చనిగా మార్చేందుకు ఆహ్లాదకరమైన పూల మొక్కలను తెచ్చి నాటారు. ప్రభుత్వ పాఠశాలలకు తమ చిన్నారులను పంపిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. తన గ్రామ అభివృద్ధికి మునుముందు మరెన్నో సేవా కార్యక్రమాలు చేస్తానని ఆ గ్రామ ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సింధూష, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లింగస్వామి, ఉపాధ్యాయులు వెంకట్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బాతరాజు సత్తయ్య కొంక శంకర్ చంద్రయ్య, పగిళ్ల శ్రీరాములు, గాదపాక యాదయ్య, సిపిఐ నాయకులు బొమ్మరగొని లాలు, బండమీది యాదయ్య తదితరులు ఉన్నారు.

హాలియా ప్రాథమిక ఆస్పత్రి తనిఖీ



నవతెలంగాణ-హాలియా

హాలియా ప్రాథమిక ఆసుపత్రిని తెలంగాణ ప్రజా ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకులు డాక్టర్ రవీందర్ నాయక్, డాక్టర్ పుట్ల శ్రీనివాస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశీలించారు. మందులు , ర్యాపిడ్ టెస్ట్ కిట్‌ల లభ్యత, బ్లడ్ బ్యాంక్, ప్లేట్‌లెట్ కాంపోనెంట్ యాక్సెస్ గురించి అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని జాతీయ, రాష్ట్ర ఆరోగ్య కార్యక్రమాలను మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాలని, నివారణ చర్యలపై దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌ఓ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి ,డీటీబీసీఓ డీడీఎంఅండ్‌హెచ్‌ఓ డాక్టర్ వేణుగోపాలరెడ్డి, డాక్టర్ గీతావాణి, డాక్టర్ కేస రవి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ కృష్ణ కుమారి, డాక్టర్ అరుంధతి, డాక్టర్ రామకృష్ణ ,చోస్ మోతిలాల్, తావు నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

నవతెలంగాణ-నేరేడుచర్ల

78వస్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మండలంలోని పెంచికల్ దిన్న గ్రామ యూత్ ఆధ్వర్యంలో పెంచికల్ దిన్నే గ్రామ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన కట్టా సాయి కుమార్, పసుపులేటి నర్సింహా రావు, జీడిమెట్ల రవి, బుర్రి శేఖర్ పేరుమీద ప్లేట్లు పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు వల్లంశెట్ల లచ్చయ్యసిరికొండ అనిల్, అలవాలా శ్రీధర్, యువతరం సభ్యులు ఉట్కూరి భార్గవ్ సైదులు, పెరుగు నాగరాజు, కట్ట సందీప్, సిరికొండ రామకృష్ణ, కోడిరెక్క పవన్ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



- నల్గొండ జిల్లా వైద్యఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ రవీందర్ నాయక్
- అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరం కాదు
- గురువారం సాగర్ ఆస్పత్రి సందర్శన

నవతెలంగాణ-నాగార్జునసాగర్

ప్రజలందరూ సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరం కాదని తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర నాయక్ అన్నారు. నాగార్జునసాగర్ లోని కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రిని గురువారం నాడు నల్గొండ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పుట్ట శ్రీనివాస్ తో కలిసి ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వార్డులలో రోగులను ప్రత్యక్షంగా కలుసుకొని వారికి అందుతున్న వైద్య సేవలు గురించి స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో సీజనల్ వ్యాధుల పట్ల, వాటిని అరికట్టడం కోసం తాము ఇచ్చిన ప్రణాళిక, అది ఎంతవరకు అమలవుతుందో పరిశీలనకు వచ్చామన్నారు దీంట్లో భాగంగా నల్లగొండలోని ఆసుపత్రిని సందర్శించి పరిశీలించామన్నారు. అనంతరం హాలియాలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను సందర్శించి అక్కడ రోగులకు అందుతున్న సేవలను స్వయంగా తెలుసుకున్నామన్నారు. నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో సీజనల్ వ్యాధులకు గురి అయిన రోగులకు అందుతున్న వైద్య సేవలను స్వయంగా అడిగి తెలుసుకున్నాం అన్నారు. వాతావరణం పరిస్థితులు బట్టి వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ ఆందోళన చెందకూడదని, అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సీజన్లో జ్వరాలు ఎక్కువగా వస్తుంటాయని అన్ని జ్వరాలు డెంగ్యూ లాంటి జ్వరాలు కావని, జ్వరం వచ్చినప్పుడు కొన్ని టెస్టులు చేయించుకొని దానికి తగిన చికిత్స తీసుకుంటే ప్రమాదం నుండి బయట పడతామని అన్నారు. నాగార్జునసాగర్‌లో కమల నెహ్రూ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. వీరితోపాటు జిల్లా టి. బి .నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ చక్రవర్తి, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ కృష్ణకుమారి, మిర్యాలగూడ డిప్యూటీ డిఎం అండ్ ఎచ్‌ఓ డాక్టర్ గీత వాణి, దేవరకొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రవి, నలగొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వేణుగోపాల్, డిస్టిక్ మలేరియా నిర్మూలన అధికారి దుర్గయ్య, కమల నెహ్రూ ఏరియా ఆసుపత్రి డాక్టర్ చక్రవర్తి, డాక్టర్ నాగేంద్రబాబు పాల్గొన్నారు.

ధర్మాపురంలో ఘనంగా ముత్యాలమ్మ పండుగ

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలో గ్రామ దేవతలు ముత్యాలమ్మ, కోటమైసమ్మ మొదలగు గ్రామ దేవతల పండుగను గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు పసుపు కుంకుమలతో గ్రామదేవతలను పూజించి, గ్రామంలోని మహిళలు జలబిందలతో ముత్యాలమ్మ తల్లి నీ శుభ్రం చేసి పసుపు కుంకుమలు సమర్పించుకొని బోనములు చెల్లించారు. గ్రామంలో పాడిపంటలు సమృద్ధిగా ఉండి ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని గ్రామ ప్రజలందరినీ చల్లగా చూడాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, పెద్దలు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలంలోని అన్నారం బ్రిడ్జి విద్యుత్ సబ్ స్టేషన్ లో శుక్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 6 గంటల వరకు విద్యుత్ సప్లై నిలిపివేస్తున్నామని టీఎస్ఎస్పీడిసిఎల్ ఏఈ రమేష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్ స్టేషన్ లో మరమ్మత్తు పనులు చేస్తున్నందున ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని, విద్యుత్ వినియోగదారులకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. సబ్ స్టేషన్ పరిధిలోని అనాజిపురం, దోసపహాడ్, నాగులపహాడ్, నారాయణగూడెం, అన్నారం బ్రిడ్జి, నాగులపాటి అన్నారం, పొట్లపహాడ్, అనంతారం అంతరాయం ఉండనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

మోడ్రన్ ధోభీఘాట్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నల్లగొండ పట్టణంలోని మోతికుంట మోడ్రన్ ధోభీఘాట్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమానికి అధ్యక్షులు సట్టు బుచ్చిరాములు, ఉపాధ్యక్షులు యలిజాల శంకర్, మేనేజ్‌మెంట్ దామనూరి శ్రీనివాస్, కమిటీ సభ్యులు ఐతరాజు శ్రీనివాస్, బాసాని సైదులు, నలపరాజు నర్సింహా, సట్టు రాములు, నలపరాజు సైదులు, ఆమనగంటి వెంకన్న, జానకమ్మ, రేణుక, స్వాతి, లక్ష్మమ్మ, కృష్ణవేణి, మహేశ్వరీ తదితరులు పాల్గొన్నారు.

పిల్లలమర్రిలో వైభవంగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి మాస కల్యాణం

నవ తెలంగాణ- సూర్యాపేట రూరల్

మండలంలోని పిల్లలమర్రి శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో గురువారం ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని చెన్నకేశవ స్వామివారి మాస కళ్యాణాన్ని అర్చకులు రఘువరన్ ఆచార్యులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లకు నూతన వస్త్రాలను అలంకరించి వివిధ రకాల పుష్పాలతో స్వామి వారికి కల్యాణం నిర్వహించారు. కమిటీ అధ్యక్షులు గూకంటి రాజాబాబు రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని భక్తుల సహకారాలతోనే ఆలయ అభివృద్ధి సాగుతుందని ప్రాచీన ఆలయాలకు నిగూఢ క్షేత్రమైన పిల్లలమర్రిలో వెలసిన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి దేవస్థానం అభివృద్ధి మనందరి పైన ఉందన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో ప్రాచీన ఆలయాల్లో మొదటిదైన పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి వారికి మాస కల్యాణాన్ని ప్రారంభించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు గవ్వా జానకి రెడ్డి గవ్వ మాధవరెడ్డి మహిళా భక్తులు ముడుంబై సారిక గవ్వ విజయలక్ష్మి జక్కలి మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

నవతెలంగాణ-చిలుకూరు

పాఠశాలకు కుర్చీలు బహూకరించడం హర్షించదగ్గ విషయమని జెడ్పీ పాఠశాల హెచ్ఎం పాపారావు అన్నారు. గురువారం మండలంలోని జెర్రీ పోతుల గూడెం జెడ్పీ పాఠశాలకు అయోష ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరు కుర్చీలు బహూకరించడంతో అయోష ఫౌండేషన్ సభ్యులను పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో అయోష ఫౌండేషన్ కమిటీ సభ్యులు బలేమియా బాసూమియా షేక్ గౌసియా నయీమ్ జాన్ పాషా పాఠశాల ఉపాధ్యాయులు నాగేశ్వరరావు పుల్లయ్య మల్లికార్జున్ సురేష మమత శైలజ పాల్గొన్నారు.

రెయిన్ సిమెంట్స్ 38వ వార్షికోత్సవం

నవతెలంగణ-మేళ్లచెరువు

రెయిన్ సిమెంట్స్ ప్లాంట్ 38వ వార్షికోత్సవ వేడుకలు మరియు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను మండలంలోని రామాపురంలో యూనిట్-1లో గురువారం ఘనంగా నిర్వహించారు. రెయిన్ సిమెంట్స్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ప్రియాసిమెంట్ ఇంటర్నేషనల్ స్కూల్ నందు ప్రియాఎడ్యుకేషన్ అకాడమీ విద్యార్థులు, టీచర్స్, రెయిన్ సిమెంట్స్ ఉద్యోగులచే మెస్సివ్ ప్లాంటేషన్ కార్యక్రమాన్ని ప్లాంట్ జీఎం సీతారామి రెడ్డి, డీజీఎం పీఅండ్ఏ వెంకటేశ్వరావు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రూప్ టెక్నికల్ అడ్వైసర్ డా. జీవీకే ప్రసాద్, సీజీఎం కార్పొరేట్ అఫైర్స్ ఎన్‌బీకే స్వామి, కంపెనీ యాజమాన్యం, ఉద్యోగులు మరియు వారి కుటుంబాలు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

నవతెలంగాణ-సూర్యాపేట

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా గురువారం స్థానిక పోలీస్ పరియేడ్ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమంలో విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదర్శ పాఠశాల ఇమాంపేట, విద్యార్థులు తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్సియల్ జూనియర్ కాలేజీ బాలికలు చివ్వేంల, శ్లోక పాఠశాల సూర్యాపేట విద్యార్థులు, మహాత్మా జ్యోతి బాపూలే బి సి వెల్ఫేర్ జూనియర్ కళాశాల మద్దిరాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలను తిలకిస్తూ వారితో ఫొటోలు దిగుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులలో ప్రతిభ ఉంటుందని, సర్కార్ బడులలో సత్తా ఉంటుందని రాష్ట్ర నీటి పారుదల, ఆయకట్టు అభివృద్ధి, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విద్యార్థులను ప్రోత్సాహించారు.

వాడవాడల రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

నవతెలంగాన-సూర్యాపేట

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల్లో, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి. పట్టణంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద దిగుమతి హమాలి యూనియన్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో జాతీయ పతకాన్ని నల్లగొండ పార్లమెంట్ సభ్యులు కుందూరు రఘువీర్ రెడ్డి ఆవిష్కరించారు. అదేవిధంగా మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ఎంపీ పాల్గొని జాతీయ పతకవిష్కరణ చేశారు. అనంతరం సిద్ధార్థ పాఠశాల వద్ద మున్సిపల్ కౌన్సిలర్ నామ అరుణ ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ఆయన జాతీయ పతకవిష్కరణ చేసి మాట్లాడారు. ఇదే సందర్భంగా సూర్యాపేట మండలంలోని ఎల్కారం గ్రామంలో పాఠశాల విద్యార్థులకు దాహార్తిని తీర్చేందుకు జిల్లా కాంగ్రెస్ నాయకులు వడ్డే యల్లయ్య జ్ఞాపకర్థం ప్యూరిఫైడ్ ఆర్వో వాటర్ ప్లాంట్ ను ఎంపీ ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ లు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్యాలయంలో...

78 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన త్రివర్ణ పతాకాన్ని చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ జిల్లా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, మాజి మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు ,మాజీ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో...

స్థానిక గ్రేడ్1 గ్రంథాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని కార్యదర్శి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయా చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్ తదితరులు ఉన్నారు.

పబ్లిక్ క్లబ్‌లో...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేనారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు సర్వోత్తమ్ రెడ్డి, పోతు భాస్కర్, దశరధ, శనగాని రాంబాబు గౌడ్ తదితరులు ఉన్నారు.

కిరాణం ఫ్యాన్సీ మర్చెంట్‌లో..

స్థానిక కిరాణం ఫ్యాన్సీ మర్చెంట్ అసోసియోషన్ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని అధ్యక్షులు రామచంద్రా రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ కార్యాలయంలో...

జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం(రెడ్ హౌస్) లో జాతీయ పతకాన్ని డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్న యాదవ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్,పట్టణ అధ్యక్షుడు అంజాద్ అలీ,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరెని శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఐ కార్యాలయంలో...

జాతీయ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనంతల మల్లేశ్వరి, ఏ టు సి ప్రాంతీయ అధ్యక్షులు దంతాల రాంబాబు, బొమ్మగాని శ్రీనివాస్, ప్రాంతీయ కార్యదర్శి నిమ్మల ప్రభాకర్, నీలా శ్రీనివాస్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యాలయంలో...

జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ అన్నపూర్ణ, వై వెంకటేశ్వర్లు,నిమ్మల శ్రీనివాస్,పుట్ట కిషోర్, ఉప్పల ఆనంద్,సవరాల సత్యనారాయణ, జీడీ భిక్షం, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భాజపా కార్యాలయంలో...

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకోని స్థానిక భాజపా కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కర్నాటి కిషన్, రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, నాయకులు సంకినేని వరుణ్‌రావు, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అబిద్, సలిగంటి వీరేందర్, చల్లమల్ల నర్సింహ్మా, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు ఉన్నారు.

హర్ ఘర్ తిరంగా....

దేశ ప్రధాని పిలుపుమేరకు కేంద్ర సంగీత నాటక అకాడమీ సూచనలతో ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార అవార్డు గ్రహీత శ్రీ పేరిణి రాజ్ కుమార్, నవోదయ స్కూల్ ప్రిన్సిపాల్ మారం లింగారెడ్డి, స్కూల్ స్టాఫ్ సహకారంతో హర్ ఘర్ తిరంగా ను 1000 వెయ్యి మంది



విద్యార్థులతో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్నీ ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు,పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి,రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పోతు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

ఆమ్ ఆద్మీ ఆధ్వర్యంలో....

ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు లింగిడి వెంకటేశ్వర్లు పతాకాన్ని ఆవిష్కరించారు.

తెలంగాణ జన సమితి పార్టీ కార్యాలయంలో....

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని యువజన సమితి రాష్ట్ర ఉపాధ్యక్షు లు నారాయణ కిరణ్ ఆవిష్కరించారు. పార్టీ జెండాను జిల్లా పార్టీ కార్యదర్శి బొడ్డు శంకర్ గౌడ్ ఎగరవేయడం జరిగింది.

జాతీయ జెండా ఎగురవేసిన వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్.

అహింహా, సత్యాగ్రహం ఆయుధాలుగా జాతిపిత మహాత్మా గాంధీ నడిపిన స్వాతంత్ర్య పోరాటం మూలంగా బ్రిటిష్ నిరంకుశ పాలన నుండి విముక్తి లభించి భారతదేశానికి స్వాతంత్ర్యం లభించిందని 45 వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని క్రపాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా చెస్ అసోసియన్ అధ్యక్షులు గండూరి క్రపాకర్, మహిళలు అనురాద, శిరీష, విజయ, లక్ష్మీ, ఇందిరా, సుజాత, జ్యోతి, ఎన్ లక్ష్మీ, భాంధవి, శోభిత, సందీప్, భిక్షం, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

ఐరన్ హార్డ్‌వేర్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో....

ది సిమెంట్ ఐరన్ హార్డ్‌వేర్ పెయింట్ ప్లైవుడ్ డెకోలం అండ్ శానిటరీ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు సంకినేని గోపాలరావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్యదర్శులు తల్లాడ వెంకటేశ్వర్లు, సోమ దయాకర్ , కోశాధికారి నల్లపాటి శ్రీకాంత్, పర్వతం మదనాచారి, శ్రీ రామదాసు వెంకటాచారి, కందిబండ శ్రీనివాస్, వీర్లపాటి శ్రీనివాస్, పూర్ణ, ఫిరోజ్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పట్టణ ఫొటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో...

పట్టణ అధ్యక్షులు కొక్కుల శేఖర్ ఆధ్వర్యంలో పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్ అసోసియేషన్ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాపర్తి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమం లో పట్టణ ప్రధాన కార్యదర్శి కూకుంట్ల శంకర్ ,పట్టణ కోశాధికారి రాపర్తి మహేష్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి ఐటిపాముల మల్లికార్జున్ , సీనియర్ నాయకులు సిద్ది శ్రీకాంత్, తోట సాయి రెడ్డి, దుర్గారావు, చంద్ర బోస్, మాజీ ప్రధాన కార్యదర్శి నజీర్ మిక్సింగ్ , మధు మీడియా, సోనీ స్టూడియో రాజు, మిక్సింగ్ పాషా ,రవి తదిరులు పాల్గొన్నారు

అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం....

ఎందరో అమరుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్రం వచ్చింది అని లయన్స్ కంటి హాస్పటల్ చైర్మన్ దోసపాటి గోపాల్ అన్నారు. జమ్మిగడ్డ లయన్స్ కంటి హాస్పటల్లో జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ట్రెజరీ చిలుముల శ్రీనివాస్ రెడ్డి, మద్రు హనుమంతరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఉప్పల రాజేంద్రప్రసాద్, డాక్టర్ క్రాంతి,మేనేజర్ తల్లాడ మల్లికార్జున్, లయన్స్ కంటి హాస్పటల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్: మండల కేంద్రంలో శ్రీ సంతోషిమా రైస్ ఇండస్ట్రియల్ ఆవరణలో స్వతంత్ర దినోత్సవం వేడుకలు యాజమాన్యం ఘనంగా జెండా పండుగ జరిపిపారు. ఈ సందర్భంగా వీరమల్ల సైదులు జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగ ఫలితమే స్వతంత్ర దినోత్సవమని, వందల సంవత్సరాల బానిస సంకెళ్ల నుండి విడిపడి 77 సంవత్సరాల కిందట స్వతంత్ర పతాకను ఎగరేసిన మన పూర్వీకుల ఘనతను స్మరించుకోవడం నేడు మనందరి కర్తవ్యమని, మూడు రంగుల జాతీయ జెండా మన అస్తిత్వానికి ప్రతీకని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరమల్ల రాంబాబు, వీరమల్ల ఉపేందర్, హమాలీలు, డ్రైవర్లు, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో బుధవారం 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని టియుడబ్ల్యూజే, (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా పతాకావిష్కరణ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే, (ఐజేయు) సూర్యాపేట జిల్లా కార్యదర్శి బైరబోయిన వెంకటేశ్వర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి తహసీల్దార్ జాన్ మహ్మద్, ఉషశ్రీ కళాశాల ప్రిన్సిపల్ పాలబిందల శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ సురేష్ కంప్యూటర్ ఆపరేటర్ రవికాంత్, ఐజేయు తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు నిమ్మల వీరస్వామి గౌడ్ సభ్యులు నెల్లుట్ల రాజు,బానోతు రాము నాయక్ మల్లెపాక కృష్ణ,కలాశ్రి ప్రవీణ్, సందిఫ్ పోతరాజు మల్లేష్ ,కృష్ణ, మద్దేల మల్లేష్ కడారి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

నవతెలంగాణ -కోదాడరూరల్

పోలీస్ శాఖలో అత్యుత్తమ సేవలందిస్తూ అనేక అవార్డులు అందుకున్న డిఎస్పి మామిళ్ల శ్రీధర్ రెడ్డి గురువారం ఇండియన్ పోలీస్ మెడల్ అందుకున్నారు.విధి నిర్వహణలో ఆయన చూపిన ప్రతిభ, పోలీస్ శాఖలు చేస్తున్న అత్యుత్తమ సేవలకు గుర్తింపుగా ఆయనకు ఇండియన్ పోలీస్ మెడల్ దక్కింది. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ గోల్కొండ కోటలో నిర్వహించిన ఇండిపెండెన్స్ డే సంబరాల్లో భాగంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఇండియన్ పోలీస్ మెడల్ స్వీకరించారు. ఆయనకు ఇండియన్ పోలీస్ మెడల్ దక్కడం పట్ల పలువురు సీనియర్ అధికారులు, జిల్లాకు సంబంధించిన ప్రజా ప్రతినిధులు, ఆయన మిత్రులు ఆయనకు అభినందనలు తెలిపారు.



చరమందరాజుకు ఉత్తమ సీఐ అవార్డు

నవతెలంగాణ-హుజూర్‌నగర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ జి చరమందరాజు ఉత్తమ సిఐ అవార్డు ప్రశంసా పత్రాన్ని తీసుకున్నారు సీఐగా బాధ్యతలు స్వీకరించిన తదుపరి నియోజకవర్గంలో శాంతిభద్రతర పరిరక్షణపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. అంతేకాకుండా గంజాయి డ్రగ్స్ మత్తుమందులపై జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టి సారించి నిందితులను అరెస్ట్ చేయడం మత్తు మందుల వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూడిగ్రీ జూనియర్ కళాశాలలోనూ పాఠశాలలనూ అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులను చైతన్యం చేశారు.



ఉత్తమ పోలీసులకు ప్రశంసా పత్రాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా సూర్యాపేటలోని పెరేడ్ గ్రౌండ్స్‌లో పట్టణంలోనీ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్తూ శ్రీను, హోంగార్డ్ ఏడుకొండలుకు ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది, పలువురు నాయకులు అభినందించారు.



సత్యనారాయణకు ఉత్తమ సేవా పతకం

నవతెలంగాణ-హుజూర్‌నగర్


హుజూర్‌నగర్ ,నేరేడుచర్ల నందు ఎస్‌బి హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న గంట సత్యనారాయణ ఆగస్టు 15 వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పతకం తీసుకున్నారు. సత్యనారాయణ తన 29 సంవత్సరాల సర్వీసు లో 9 క్యాష్ రివార్డులు 14 గుడ్ సర్వీస్ ప్రశంస పత్రాలను తీసుకున్నారు ఈ సందర్భంగా గంటా సత్యనారాయణ ను తోటి పోలీస్ సిబ్బంది మిత్రులు పలువురు ఆయనను అభినందించారు.



ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోనూ మండల పరిధిలో జాజిరెడ్డిగూడెం అర్వపల్లి రామన్నగూడెం కుంచమర్తి పలు గ్రామాల్లో గురువారం సాయంత్రం బోనాల పండుగను అత్యంత వైభవంగా నిర్వహించారు. మహిళలు పిల్లలు ఆలయం వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. ముత్యాలమ్మకు పోతురాజులకు బోనాల నైవేద్యమును సమర్పించారు. వర్షాలు సమృద్ధిగా కురిసే పంటలు పండాలని తమ మొక్కలను తీర్చుకున్నారు.



చౌటుప్పల్ మండలం చందనా స్కూల్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆటల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం

నవతెలంగాణ-తిరుమలగిరి

78వ స్వాతంత్ర దినోత్సవంను పురస్కరించుకొని ఈటూరు గ్రామం జడ్పీహెచ్ఎస్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ రకాల గేమ్స్ నిర్వహించడం జరిగినది. ఈ మేరకు తిరుమలగిరి మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు, లయన్ క్లబ్ మాజీ అధ్యక్షుడు జలగం రామచంద్రన్ గౌడ్ కబడ్డీ గేమ్స్ లో గెలుపొందిన విద్యార్థినిలకు ప్రథమ బహుమతి మెమొటోలు , టెన్త్ క్లాస్ లో ఫస్ట్ సెకండ్ ర్యాంక్స్ సాధించిన విద్యార్థులకు సాల్వతో సన్మానించి వారు వివిధ రంగాలలో ముందుండి భవిష్యత్తులో సేవ చేయడానికి ముందుకు రావాలని వారిని కోరారు. అదేవిధంగా మాజీ సర్పంచ్ ఎంపీటీసీ లు గ్రామానికి ఎన్నో రకాల సేవలు అందించినందుకుగాను వారిని కూడా సన్మానించడం జరిగినది. ఉపాధ్యాయులందరి సహకారంతో గేమ్స్ నడిపించిన పిఈటి సార్ రామచంద్రన్‌గౌడ్‌ని సన్మానించడం జరిగినది. అదేవిధంగా గత కొన్ని సంవత్సరముల నుండి స్కూలుకు వివిధ రకాలుగా సహకారాలు అందించిన అందరికీ స్కూల్ తరవున సన్మానించడం జరిగినది. బహుమతుల ప్రదానంతో పాటు విద్యార్థులకు మెమెంటోలు అందించినందుకు గాను జలగం రామచంద్రన్ గౌడ్, మొగుళ్ళ యాదగిరి గౌడ్ ను స్కూల్ యాజమాన్యం ఘనంగా సన్మానించడం జరిగినది. అదేవిధంగా ఫిఫ్త్ టు టెన్త్ క్లాస్ ఫస్ట్ సెకండ్ నగదు పారితోషకము గిరి



గౌడ్ అందించడం జరిగినది గ్రామీణ వైద్యులలో కూడా సేవ చేసే మంచి గుణం ఉన్న వీరికి వారి గ్రామం తరపున ధన్యవాదాలు తెలిపారు. అనంతరం రామచంద్రయ్య గౌడ్ విద్యార్థులకు డిక్షనరీలు ఇవ్వడంతో పాటు మరియు స్కూలు యాజమాన్యానికి మరియు విద్యార్థిని విద్యార్థులకు, గ్రామ ప్రజలకు యూత్ సభ్యులకు ముఖ్యంగా ప్లాస్టిక్ నివారణ పై మీరందరూ కలిసికట్టుగా ఉండి ప్లాస్టిక్ రహిత గ్రామంగా ఉండడంలో ముందుండాలని రామచంద్రన్ గౌడ్ వారిని కోరారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకుల అరెస్టులు అప్రజాస్వామికం

నవతెలంగాణ-ఆత్మకూరు ఎస్

సీతారామ ప్రాజెక్టు నీటిని భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్ జిల్లాకు అందించాలని ఏజెన్సీలో ఉన్న గిరిజన గ్రామాలకు సాగునీటిని అందించాలని రోళ్ళపాడును రిజర్వాయర్ చేయాలని తదితర డిమాండ్స్‌తో కూడిన వినతి పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ఇవ్వడం కొరకు శాంతియుతంగా ప్రదర్శన చేస్తున్న సిపిఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, ఇల్లందు డివిజన్ కార్యదర్శి తుపాకుల నాగేశ్వరరావు, పట్టణ కార్యదర్శి కొక్కు సారంగపాణి, మహబూబాద్ జిల్లా నాయకులు నందగిరి వెంకటేశ్వర్లు, సక్రూ మరికొంత మంది ఇల్లందు డివిజన్ నాయకులను ఇల్లందు పోలీసు ఎస్ హెచ్ ఓ, సిబ్బంది హఠాత్తుగా వచ్చి బలవంతంగా నానా దుర్భాషలాడుతూ, దురుసుగా వ్యవహరిస్తూ అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు నల్గొండ నాగయ్య అన్నారు. కనీసం పోలీసులు మాట్లాడే సమయం కూడా ఇవ్వకుండా నెట్టివేస్తూ వ్యాహరించడాన్ని తీవ్రంగా ఖండించారు. నాయకుల పట్ల సభ్యకరంగా ప్రవర్తిస్తూ వ్యవహరించిన సిఐ సత్యనారాయణ పై చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.



ఆంజనేయులుకు ఉత్తమ తహశీల్దార్ అవార్డు

నవతెలంగాణ-మునగాల

మండల తాహశీల్దార్ వలిగొండ ఆంజనేయులు ఉత్తమ తాహశీల్దార్ గా ఎంపికయ్యారు.ఈ మేర కు గురువారం జిల్లా కలెక్టర్ తేజ స్ నందలాల్ పవార్ చేతుల మీ దుగా అవార్డును అందుకున్నారు ప్రజా సమస్యల పరిష్కారం కోసం విధి నిర్వహణలో అంకితం బా వంతో పనిచేసిన ఆయన సేవల కు గుర్తింపు లభించింది.ఆ వార్డు ను అందుకున్న తాహశీల్దార్ ను కార్యాలయం సిబ్బంది అభినందించారు.



నాగార్జునసాగర్ డ్యాం సందర్శనకు వచ్చే పర్యాటకులకు సూచనలు

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నాగార్జునసాగర్ డ్యామ్ సందర్శనకు వచ్చే పర్యాటకులకు నాగార్జునసాగర్ పోలీసులు పలు సూచనలు చేశారు.గురువారం మీడియాకు ఒక ప్రకటనను విడుదల చేశారు.సందర్శనకు వచ్చే పర్యాటకుల వాహనములు పోలీసు వారు సూచించిన పార్కింగ్ ప్రదేశాలలో మాత్రమే నిలపాలని,నాగార్జునసాగర్ రోడ్డు(ఎన్.ఎస్ 565) మొత్తం ఘాట్ సెక్షన్ ఉన్నందున ఇతర వాహనములను ఓవర్టేక్ చేయడము నిషిద్ధము మరియు ప్రమాదకరమని సూచించారు. కృష్ణా నదిలో వరద ఉధృతి తీవ్రంగా ఉన్నందున నదిలోకి దిగడం నిషిద్ధము మరియు ప్రమాదకరము. సందర్శకులు పోలీసు వారు సూచించిన ఈ ప్రదేశముల లో మాత్రమే పార్కింగ్ చేయాలని సూచించారు.

పార్కింగ్ ప్రదేశాలు

1) ప్రధాన రహదారి కొత్త బ్రిడ్జి నుంచి టి.ఎస్ జెన్కో పవర్ హౌస్ వరకు శివాలయం టెంపుల్ మీదుగా ఉన్న రోడ్డు పై ఇరువైపుల,2) జెన్కో గెస్ట్ హౌస్ నుంచి డి.ఏ.వి స్కూల్ మీదుగా టైగర్ కాలనీ లోని 420 లైన్ వరకు రోడ్డు పై ఇరువైపుల. 3)డి.ఏ.వి స్కూల్ నందు 4) జెన్కో ఎస్.బి.ఐ నుండి పైలాన్ ఆర్టీసీ బస్టాండ్ వరకు రోడ్డు పై ఇరువైపుల.పర్యాటకుల వాహనాలు పోలీసు వారు నిర్దేశింపబడిన పై ప్రదేశాలలో రోడ్డుకి ఇరువైపులా పార్కింగ్ చేసుకోవాలని సూచించారు.నాగార్జునసాగర్ జాతీయ రహదారి (ఎన్.హెచ్ 565) పై వాహనాలు నిలిపి ఉంచడం ప్రమాదకరం మరియు ట్రాఫిక్ నకు అంతరాయం కావున వాహనంలు రహదారిపై పార్కింగ్ చేయడం నిషిద్ధం.భద్రతా కారణాల దృష్ట్యా నాగార్జునసాగర్ డ్యాం పైకి అనుమతి నిషేధమని తెలిపారు.మీయొక్క ప్రయాణంలో ఏదైనా ఇబ్బంది కలిగినచో డయల్ 100 కి కాల్ చేసి పోలీసువారి సహాయం పొందగలరు.పోలీసు వారి సూచనలు మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి మీ యొక్క ట్రిప్ ని ఆనందించండి మరియు క్షేమంగా మీ యొక్క గమ్యస్థానాలను చేరుకోండి అని తెలిపారు.

ఉత్తమ కార్యదర్శిగా దారోజు సత్యనారాయణ

నవతెలంగాణ-చిలుకూరు

స్వతంత్ర్య దినోత్సవ సందర్భంగా గురువారం మండలంలోని బేతవోల్ గ్రామానికి చెందిన పంచాయితీ కార్యదర్శి దారోజు సత్యనారాయణను మండలంలో ఉత్తమ కార్యదర్శిగా ఎన్నిక చేయడం జరిగినది సూర్యాపేట జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డును తీసుకోవడం జరిగినదని దారోజు సత్యనారాయణ తెలిపారు. మండల ఎంపీడీవో కందాల గిరిబాబు తోటి పంచాయతీ కార్యదర్శులు పలు పార్టీలకు చెందిన నాయకులు సత్యనారాయణను ఘనంగా అభినందించారు ఇలాంటి అవార్డులు మరెన్నో తీసుకొని ముందుకు కొనసాగాలని తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సూర్యాపేట మండల పరిధిలోని కసరబాద్ గ్రామంలో ఊర ముత్యాలమ్మ బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు కోతి గోపాల్ రెడ్డి. వెంకట్ రెడ్డి. సైదులు. వేణు. వీరాచారి రమేష్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.